


KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా సంపుటి : 11 సంచిక : 231 శుక్రవారం 21 ఆగస్టు 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar




జెన్ జీపై మోదీ సర్కార్

## ఫోకస్

- ప్రతి రోజూ ఓ యూనివర్సిటీకి ఒక కేంద్ర మంత్రి!
- నీట్ పేపర్ లీక్ నిరసనల నేపథ్యంలో కేంద్రం కీలక నిర్ణయం
- వన్ డే వన్ యూనివర్సిటీ పేరుతో సరికొత్త మాస్ అవుట్‌రీచ్ ప్రోగ్రామ్‌కు ప్లాన్
- యువత సవాళ్లు, ఆకాంక్షల్ని నేరుగా తెలుసుకోనున్న మోదీ ప్రభుత్వం



## మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

- విద్యార్థుల భవిష్యత్తును మోదీ సర్కార్ నాశనం చేసింది
- యువత కోసం కొత్త రోడ్‌మ్యాప్ కావాలి
- మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు

# హస్తంలో లొల్లి



### రోజుకోరీతిన బహిర్గతమవుతున్న విభేదాలు

- ఏకంగా సీఎం రేవంత్‌ను టార్గెట్ చేసిన మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్
- దీంతో మంత్రి కొండా సురేఖకు నోటీసులు జారీ
- పరకాలలో రేవూరి ప్రకాశ్‌రెడ్డికి వ్యతిరేకంగా పావులు కదుపుతున్న మురళీ వర్గం....
- వనపర్తిలో చిన్నారెడ్డి, మేఘారెడ్డి మధ్య తీవ్రమవుతున్న విభేదాలు
- తుంగతుర్తిలో ఎమ్మెల్యే వర్సెస్ స్థానిక నాయకత్వం
- పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని టార్గెట్ చేస్తున్న మునుగోడు, జడ్చర్ల ఎమ్మెల్యేలు
- గాంధీభవన్ మెట్లెక్కిన పాలకుర్తి, గజ్వేల్ పంచాయితీలు
- అసలు తమకు ప్రాధాన్యమే లేదంటున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు...
- ఉట్నూరులో ఇన్‌చార్జి మంత్రి ఎదుటే బాహాబాహీకి దిగిన రెండు వర్గాలు
- బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేలు వచ్చిన చోట్ల పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ పంచాయితీలు
- దాదాపు అన్ని జిల్లాల్లో పార్టీ నాయకుల మధ్య లొల్లి

హైదరాబాద్

అధికార కాంగ్రెస్ పార్టీలో విభేదాలు రోజుకో తీరుగా బహి ర్గతమవుతున్నాయి. మంత్రుల మధ్య సమన్వయ లేమి, తమ శాఖలో జరిగే అంశాలు తమకు తెలియకుండానే జరిగి పోతున్నాయనే అసంతృప్తి, ఒకరి శాఖపై మరో మంత్రి వ్యాఖ్యలు, ఎమ్మెల్యేలు వర్సెస్ మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, పార్టీ ఇన్‌చార్జీలతో సమన్వయ లేమి, పార్టీ కేడర్‌తో ఎమ్మెల్యేల గిల్లి కజ్జాలు, పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ గొడవలు నిరంతరాయంగా వెలుగులోకి వస్తున్నాయి. వీటికి తోడు ఏకంగా పార్టీ రాష్ట్ర నాయకత్వాన్ని, అధిష్టానాన్ని వేలెత్తి చూపుతున్న ఘటనలు, నేరుగా వారికే సవాల్ విసిరే ప్రసంగాలు కూడా కాంగ్రెస్ పార్టీ రాజకీయాలను వేడెక్కిస్తున్నాయి. తుంగతుర్తి, పాలకుర్తి, గజ్వేల్, మునుగోడు, - మిగతా3లో



## సరుకు రవాణాకు భారీ ఊతం

- రూ.9,450 కోట్లతో 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం
- 4 రైల్వే మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్
- బంగాల్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 410 కి.మీ. మేర అదనపు రైల్వే లైన్లు

# కొత్త వ్యూహంతో కమలం

- పార్టీ బలోపేతం, సంస్థాగత పునర్నిర్మాణం, నాయకత్వ సర్దుబాట్లు ఇవన్నీ ఒకే దిశలో
- నవంబర్ నుంచి పూర్తి ఫోకస్ వంటివి ముఖ్యమైన అంశాలుగా కొత్త వ్యూహంలో భాగం
- రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి పది మందితో కమిటీ ఏర్పాటు
- తెలంగాణలో బీజేపీ ఇంకా స్థిరమైన సామాజిక, ప్రాంతీయ బలాన్ని సాధించలేదన్న భావనతోనే ఈ కమిటీ పనిచేస్తుంది



హైదరాబాద్

తెలంగాణలో 2028 ఎన్నికల్లో అధికారం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో బీజేపీ అధిష్టానం కీలక వ్యూహాలకు పదు ను పెడుతోంది. పార్టీ బలోపేతం, సంస్థాగత పునర్నిర్మాణం, నాయకత్వ సర్దుబాట్లు ఇవన్నీ ఒకే దిశలో కదులుతున్నాయి. ఈ ప్రక్రియలో పది మందితో కమిటీ ఏర్పాటు, జాతీయ కార్యవర్గం నుంచి కొందరు నాయకులను తప్పించడం, నవంబర్ నుంచి పూర్తి ఫోకస్ వంటివి ముఖ్యమైన అంశాలుగా కొత్త వ్యూహంలో భాగంగా ఉన్నాయి. రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడానికి, కార్యాచరణ ప్రణాళిక రూపొందించడానికి పది మందితో కమిటీని ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయి నుంచి నాయకత్వ వరకు ఉన్న లోపాలను గుర్తించి, నిర్దిష్ట చర్యలు చేపట్టే దిశగా ఈ కమిటీ పని చేస్తుంది. తెలంగాణలో బీజేపీ ఇంకా స్థిరమైన సామాజిక, ప్రాంతీయ బలాన్ని సాధించలేదన్న భావనతోనే ఈ కమిటీ పనిచేస్తుంది బండి సంజయ్, - మిగతా3లో



## 2027 ఎన్నికలే లక్ష్యం

- బ్రాహ్మణులను ఆకట్టుకునే పనిలో మాయావతి!
- 2027 యూపీ ఎన్నికలే లక్ష్యంగా బీఎస్పీ వ్యూహరచన
- గతంలో అధికారం తెచ్చిపెట్టిన దళిత-బ్రాహ్మణ ఫార్ములాపై ఫోకస్
- కీలక నేత సతీశ్ చంద్ర మిశ్రాకు పెరిగిన బాధ్యతలు
- ఇటీవలి ఎన్నికల్లో ఘోర పరాభవం నుంచి కోలుకునే ప్రయత్నం

రాష్ట్ర ఆదాయం కంటే

## అప్పుల్లోనే ఎక్కువ

- సొంత పన్ను ఆదాయం స్వల్పంగా పెరిగినా రెవెన్యూ వ్యయం 25.58 శాతం ఎగబాకింది
- 4 నెలల్లో రూ.33,729.98 కోట్ల నికర అప్పులు
- వార్షిక నిర్దేశిత రుణసమీకరణలో ఇది 57.70 %
- పెన్షన్ల భారం ఏకంగా 70.61 % పెరుగుదల
- బడ్జెట్ అంచనాలకు పొంతన లేకుండా నిర్వహణ
- జూలై నెల కాగ్ రిపోర్టులో ఆందోళనకర నిజాలు



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఆదాయం పెరిగినప్పటికీ దానికి మించిన వేగంతో రెవెన్యూ వ్యయం, అప్పులపై ఆధారపడటం పెరిగిపోతున్నది. పన్ను ఆదాయం పెరుగుతున్నంత వేగంగా ప్రభుత్వ ఖర్చులు అదుపులోకి రాకపోవడం ఆర్థిక నిర్వహణలోని లోపాలను ఎత్తిచూపుతున్నది. కాంగ్రెస్ సర్కార్ నాలుగు నెలల్లో రూ.33,729.98 కోట్ల నికర అప్పులు చేసింది. వార్షిక నిర్దేశిత రుణసమీకరణలో ఇది 57.70 శాతం కావడం ఆందోళన కలిగిస్తున్నది. అదే సమయంలో ఆదాయం మాత్రం కేవలం రూ.59,642.62 కోట్ల (24.72 శాతం) మేరకు సమకూరింది. బుధవారం రాత్రి విడుదలైన జూలై నెల - మిగతా3లో



## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

- పీఎం కేర్స్ నిధులపై అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు
- ఆ నిధులతో వెయ్యికి పైగా హైటెక్ మోడల్ స్కూళ్లు నిర్మించొచ్చన్న సీజేపీ వ్యవస్థాపకుడు
- కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారు

# జెన్ జీపై మోదీ సర్కార్ ఫోకస్



దేశంలోని యువతీయువకులను (జెన్ జీ)ని ఆకట్టుకునేందుకు, వారికి మరింత దగ్గరయ్యేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమాన్ని చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా దేశంలోని యూనివర్సిటీలకు ప్రతి రోజూ ఒక కేంద్ర మంత్రిని పంపించాలని ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం యోచిస్తోంది. 'వన్ డే, వన్ యూనివర్సిటీ' పేరుతో చేపట్టనున్న ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులతో మంత్రులు నేరుగా మాట్లాడి, వారి అభిప్రాయాలు, సమస్యలు, దేశానికి సంబంధించిన వివిధ అంశాలపై వారి ఆలోచనలను తెలుసుకోనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేవలం ప్రభుత్వ పథకాల్ని ప్రచారం చేయడం మాత్రమే కాకుండా, యువత ఏమనుకుంటున్నారు?, వారి ప్రధాన సమస్యలు ఏంటి? దేశంలో జరుగుతున్న పరిణామాలపై వారి అభిప్రాయాలు ఎలా ఉన్నాయి? వంటి అంశాల్ని తెలుసుకోవడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టనుంది. విద్యార్థులకు ముఖ్యంగా యువత కోసం అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అవకాశాల్ని కూడా కేంద్ర మంత్రులు వివరించనున్నారు. విద్యార్థుల కోపాన్ని తగ్గించి, వారితో నేరుగా మాట్లాడేందుకే ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంపై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇటీవల దేశవ్యాప్తంగా నీట్ సహా ఇతర ప్రధాన ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారం కలకలం రేపింది. తర్వాత దిల్లీలోని జంతర్ మంతర్ సహా అనేక ప్రాంతాల్లో విద్యార్థులు చేపట్టిన భారీ నిరసనలు, ఆందోళనల నేపథ్యంలో కేంద్రం తాజా నిర్ణయం చర్చనీయాంశంగా మారింది. ముఖ్యంగా జులై 20న ఆందోళన బాట పట్టిన విద్యార్థులపై పోలీసులు జరిపిన లాఠీఛార్జ్ తీవ్ర విమర్శలకు దారితీసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కూడా ప్రతిపక్షాలు ఈ అంశంపై నిరసనలు తెలిపాయి. ఈ వివాదాల నడుమ జులై 25న ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే యువతలో నెలకొన్న అసంతృప్తిని తొలగించి, వారిలో నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం నేరుగా రంగంలోకి దిగినట్లు తెలుస్తోంది.

ఇంకా ఈ వన్ డే వన్ యూనివర్సిటీ ఇనిషియేటివ్‌ను సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఇద్దరు మంత్రులకు కీలక బాధ్యతలు అప్పగించినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ- విశ్వవిద్యాలయాలు, ఇతర కేంద్ర మంత్రుల్ని సమన్వయం చేయనున్నారు. కేటాయించిన రోజున ఒక కేంద్ర మంత్రి వర్సిటీకి వెళ్లి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడతారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (ఖ+జ) లెక్కల ప్రకారం దేశంలో 57 కేంద్ర విశ్వవిద్యాలయాలు, 522 రాష్ట్ర విశ్వవిద్యాలయాలు సహా మొత్తం 1300 కంటే ఎక్కువ యూనివర్సిటీలు ఉన్నాయి.

**యువతరంవైపే ప్రధాని దృష్టి**

ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. నిరసనల సమయంలో విద్యార్థులు, యువతను ఉద్దేశించి సోషల్ మీడియా ద్వారా పలుమార్లు సందేశాలు చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ యువత కోసం పలు కొత్త కార్యక్రమాల్ని ప్రకటించారు. ఉచిత ఆన్‌లైన్ కోచింగ్, ఏఐ స్కిల్లింగ్ ప్రోగ్రామ్, క్రీడల్లో యువత ప్రతిభను గుర్తించే కార్యక్రమం వంటి అంశాల్ని ప్రస్తావించారు.

**కేంద్ర మంత్రుల సోషల్ మీడియా పనితీరుపైనా సమీక్ష**

ఇదే సమయంలో యువత, జెన్‌జీకి మరింత చేరువయ్యేందుకు సోషల్ మీడియాను విస్తృతంగా ఉపయోగించుకోవాలని కేంద్ర మంత్రులకు ప్రభుత్వం సూచించింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో కేంద్ర మంత్రుల సోషల్ మీడియా పనితీరు, వారి పోస్టులకు వస్తున్న రీచ్‌పై చర్చ జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ రీచ్ ర్యాంకింగ్స్‌లో మోదీ అగ్రస్థానంలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మంత్రుల సోషల్ మీడియా పోస్టులు ఎంత మందికి చేరుతున్నాయి, వాటి ద్వారా ఏ మేర ప్రజల్ని చేరుకోగలుగుతున్నారనే అంశాలపై సమావేశంలో సమీక్ష జరిగినట్లు సమాచారం. యువతకు ప్రభుత్వ సందేశాలు మరింత విస్తృతంగా చేరేలా మంత్రులు తమ సోషల్ మీడియా రీచ్ పెంచుకోవాలని కూడా సూచించినట్లు

# మోదీ ప్రభుత్వం యువత భవిష్యత్తును దెబ్బతీస్తోంది

విద్యార్థులు, యువత భవిష్యత్తును గత 12 ఏళ్లుగా మోదీ ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం తీవ్ర విమర్శలు చేశారు. విద్యార్థులకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేలా కాంగ్రెస్ సమగ్ర 'ఎడ్యుకేషన్ టు ఎంప్లాయ్‌మెంట్ రోడ్‌మ్యాప్' రూపొందించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. దిల్లీలని ఇందిరా భవన్?లో బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశం ప్రారంభ ప్రసంగం సందర్భంగా ఖర్గే ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో కొత్త పాఠశాలలు ప్రారంభం కావాల్సి ఉంది. అవి కాకపోగా, ఇటీవల సంవత్సరాల్లో సుమారు 94వేల పాఠశాలలు మూతపడ్డాయి. యువత భవిష్యత్తును మెరుగుపరిచే విధానాల స్థానంలో విద్యా రంగంలో ప్రైవేటీకరణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రైవేటీకరణ పెరగడంతో ఉన్నత విద్య ఖరీదైనదిగా మారుతోంది. సాధారణ కుటుంబాలకు ఉన్నత విద్య అందుబాటులో లేకుండా పోతోంది. విద్యా సంస్థల్లో ఆర్ఎస్ఎస్‌కు చెందిన వ్యక్తుల ప్రాబల్యం పెరుగుతోంది. విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన సమయంలో సంస్థల స్వరూపాన్ని మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి' అని ఖర్గే అన్నారు.

**'పేపర్ లీకులు నియామకాల జాప్యం'**

చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ప్రయత్నించే యువతకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయని ఖర్గే పేర్కొన్నారు. పేపర్ లీకులు, నియామక పరీక్షల్లో అక్రమాలు, ఉద్యోగ నియామకాల్లో జాప్యం కారణంగా నిరుద్యోగులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా పేద, అణగారిన వర్గాలకు చెందిన విద్యార్థులే ఈ పరిణామాలతో ఎక్కువగా నష్టపోతున్నారని వ్యాఖ్యానించారు. యువతలో దేశవ్యాప్తంగా కనిపిస్తున్న ఆగ్రహం ఒక్కరోజులో పుట్టింది కాదని అన్నారు. వారి సమస్యలను వినడానికి ప్రభుత్వం ఎప్పుడూ తగినంత సమయం కేటాయించలేదని, సమస్యలను పరిష్కరించడానికి బదులుగా తాత్కాలిక చర్యలతో వాటిని పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించిందని



విమర్శించారు. దీంతో యువత రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. యువత సమస్యలను కాంగ్రెస్ తన రాజకీయ అజెండాలో చేర్చిందని ఖర్గే తెలిపారు. రాహుల్ గాంధీ ఛత్రోన్ కీ గూంజ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లోనూ విద్య, పరీక్షలకు సంబంధించిన సమస్యలపై సమగ్ర చర్చ జరగాలని కాంగ్రెస్ కోరిందన్నారు.

**రామాలయ విరాళాల అంశంపైనా ప్రశ్నలు**

ఈ సందర్భంగా అయోధ్య రామాలయానికి సంబంధించిన విరాళాలపై వచ్చిన ఆరోపణలను కూడా ఖర్గే ప్రస్తావించారు. విరాళాల నిధుల దుర్వినియోగం లేదా చోరీ జరిగిందన్న ఆరోపణలపై ప్రధాని నరేంద్ర మోదీ ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రధాని ప్రజలకు సమాధానం చెప్పాలని, క్షమాపణ చెప్పాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఆర్థిక అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

**చైనా చొరబాట్లపైనా ప్రశ్నలు**

భారత్-చైనా సరిహద్దుల్లో చైనా చొరబాట్లకు సంబంధించిన వార్తలపైనా ఖర్గే స్పందించారు. జాతీయ భద్రతను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించకూడదని అన్నారు. అదే సమయంలో సరిహద్దుల పరిస్థితిపై ప్రజలు ప్రశ్నలు అడగకుండా జాతీయ భద్రత పేరుతో అడ్డుకోవడం కూడా సరికాదని వ్యాఖ్యానించారు. భారత సాయుధ దళాలపై తమకు అత్యంత గౌరవం ఉందని, అయితే సరిహద్దుల్లో వాస్తవ పరిస్థితి, కేంద్ర ప్రభుత్వ వైఖరిపై ప్రజలకు పారదర్శకంగా సమాధానాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని అన్నారు.

**రాజీవ్ గాంధీని గుర్తుచేసుకున్న ఖర్గే**

స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తవుతున్నప్పటికీ కీలక రంగాల్లో పరిస్థితులు మెరుగుపడటానికి బదులుగా దిగజారుతున్నాయని ఖర్గే వ్యాఖ్యానించారు. మతపరమైన ఉద్రిక్తతలు, రేవడి సంస్కృతి రాజకీయాల మధ్య విద్య, ఉపాధి అంశాలు తీవ్రంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయని ఆరోపించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకున్న ఖర్గే, భారీ మెజారిటీతో ప్రభుత్వం నడిపినప్పటికీ రాజీవ్ గాంధీ యువతను తన విధానాల కేంద్రంగా ఉంచారని అన్నారు. స్వాతంత్ర్యం తర్వాత అందుబాటు ధరల్లో విద్యను విస్తరించేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలే పేదలు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక పురోగతికి మార్గం చూపాయని పేర్కొన్నారు.

**కీలక నేతల హాజరు**

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఖర్గే అధ్యక్షత వహించారు. మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు ప్రియాంక గాంధీ, జైరాం రమేశ్, కేసీ వేణుగోపాల్ సహా పలువురు సీనియర్ నేతలు హాజరయ్యారు. సీనియర్ నాయకులు అంబికా సోని, ముకుల్ వాస్నిక్, పీ చిదంబరం తదితర అగ్రనేతలు కూడా పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కేరళ ముఖ్యమంత్రి వీడీ సతీశన్, హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుఖు, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్

# ఏకంగా 600 మంది ఉద్యోగుల తొలగింపు

**న్యూఢిల్లీ :** ఔెం డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ సంస్థలో తీసుకున్న చర్యలను మంత్రిత్వశాఖకు వివరించారు. పరీక్షల బృందాన్ని పూర్తిగా పునర్వ్యవస్థీకరించే చర్యల్లో భాగంగా సుమారు 600 మంది నిపుణులను తొలగించి, వారి స్థానంలో కొత్త నిపుణులను నియమించనున్నారు. ప్రశ్నపత్రాల్లో పొరపాట్లు, లోపాలు లేకుండా చూసేందుకు నాలుగు అంచెల తనిఖీ వ్యవస్థను తీసుకురానున్నారు. ఔెంలో వచ్చే రెండు నుంచి మూడు వారాల్లో మరో 20-25 మంది అధికారులను నియమించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. భవిష్యత్‌లో మరిన్ని నియామకాలు చేపట్టే ప్రణాళికపైనా సమీక్ష నిర్వహించినట్లు పేర్కొంది. అంతేకాకుండా ఔెం కార్యాలయాలను కొత్త భవనాలకు యుద్ధప్రాతిపదికన తరలించనున్నారు. కార్యాలయాల భద్రతను మరింత కట్టుదిట్టం చేసేందుకు సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బందిని మోహరించనున్నారు. ప్రశ్నపత్రం లీకేజీ వివాదం, ఇటీవల యూజీసీ నెట్ పరీక్షల్లో తలెత్తిన సమస్యలపై కేంద్ర విద్యాశాఖ తీవ్ర విమర్శలు ఎదుర్కొంది. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనలు, పరీక్షల నిర్వహణలో పారదర్శకతపై



ప్రశ్నలు తలెత్తడంతో ఔెంలో సంస్కరణలకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో పరీక్షల నిర్వహణకు అవసరమైన భద్రతా, మౌలిక సదుపాయాలను పటిష్టం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల నెట్ జూన్ 2026 పరీక్షలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇంగ్లిష్, కామర్స్, సోషియాలజీ సబ్జెక్టుల్లో పరీక్షలను మళ్లీ నిర్వహించాలని ఔెం ప్రకటించింది. ఈ మూడు ప్రశ్నపత్రాల్లో వాస్తవపరమైన తప్పులు, టైపింగ్ పొరపాట్లు, అనువాద లోపాలు పెద్ద సంఖ్యలో ఉన్నట్లు నిపుణుల కమిటీ గుర్తించింది. దీంతో అవి న్యాయమైన, లోపరహిత పరీక్ష ప్రమాణాలకు అనుగుణంగా లేవని కమిటీ తేల్చింది. పరీక్షల నిర్వహణలో లోపాలపై చర్యల్లో భాగంగా జూలైలోనే 47 మంది ఔెం అధికారుల సేవలను ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా మరో 600 మంది నిపుణులను తొలగించి కొత్త వారిని నియమించే ప్రక్రియ చేపట్టడంతో భారీ స్థాయిలో ప్రక్షాళన జరుగుతోంది.పరీక్షల్లో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం మరో కీలక చర్య చేపట్టింది. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అన్యాయ పద్ధతుల నివారణ) సవరణ బిల్లు-2026ను పార్లమెంట్ ఇటీవల ముగిసిన వర్షాకాల సమావేశాల్లో ఆమోదించింది. పేపర్ లీకేజీ కేసుల్లో కఠిన శిక్షలు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, నిర్ణీత గడువులో విచారణ వంటి నిబంధనలను ఈ బిల్లు ప్రతిపాదిస్తోంది. పేపర్ లీకేజీ, నిరసన చేస్తున్న విద్యార్థులపై జూలై 20న జరిగిన పోలీసు చర్యల నేపథ్యంలో పార్లమెంట్ ఉభయ సభల్లో తీవ్ర గందరగోళం నెలకొన్న తర్వాత ఈ బిల్లుకు ఆమోదం లభించింది. మొత్తంగా ఔెంలో చేపడుతున్న తాజా సంస్కరణలు పరీక్షల నిర్వహణలో

## సరుకు రవాణాకు భారీ ఊతం

దేశంలో రవాణా మౌలిక వసతులను మరింత బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం సమావేశమైన ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ, రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన నాలుగు మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. వీటి మొత్తం అంచనా వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. అదే సమయంలో బిహార్‌లోని ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మార్గాన్ని నాలుగు లేన్ల జాతీయ రహదారిగా అభివృద్ధి చేసేందుకు మరో రూ.3,590.73 కోట్ల ప్రాజెక్టుకు కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. కొత్తగా ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టులతో భారత రైల్వే నెట్‌వర్క్‌లో సుమారు 410 కిలోమీటర్ల మేర అదనపు లైన్లు అందుబాటులోకి రానున్నాయి. 2030-31 నాటికి ఈ పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బంగాల్? ఖరగ్‌పూర్ నుంచి ఒడిశాలోని భద్రక్ (రాణీతాల్) వరకు 173 కి.మీ. మేర నాలుగో లైన్ నిర్మించనున్నారు. భద్రక్-హరిదాస్‌పూర్ మధ్య 75 కి.మీ. మేర మరో నాలుగో లైన్ ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని గుమ్మిడిపూండి నుంచి తమిళనాడులోని గూడూరు వరకు 90 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లను నిర్మించనున్నారు. ఒడిశాలోని కటక్ నుంచి పరదీప్ (బడబంధ) వరకు 72 కి.మీ. మేర మూడో, నాలుగో లైన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ నాలుగు ప్రాజెక్టులు బంగాల్, ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లోని ఎనిమిది జిల్లాలను కవర్ చేయనున్నాయి. సుమారు 6,448 గ్రామాలకు రైలు కనెక్టివిటీ మెరుగుపడనుంది. దాదాపు 60 లక్షల మంది ప్రజలు ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రయోజనం పొందుతారని కేంద్రం తెలిపింది.

**సరుకు రవాణాకు భారీ ఊతం**

ఈ మార్గాలు బొగ్గు, ఇనుప ఖనిజం, సిమెంట్, ఇనుము-ఉక్కు, కంటైనర్లు, ఆటోమొబైల్స్, ఆహార ధాన్యాల వంటి సరుకుల రవాణాకు కీలకమైనవి. లైన్ల విస్తరణతో ఏటా 76 మిలియన్ టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని కేంద్రం అంచనా వేసింది. పర్యాటక రంగానికీ ఈ ప్రాజెక్టులు ఉపయోగపడనున్నాయి. కుల్డిహా వన్యప్రాణి అభయారణ్యం, భితర్‌కణిక జాతీయ ఉద్యానవనం, చంద్రభాగ, తలసరి-ఉదయ్‌పూర్, చాందీపూర్ బీచ్, పులికాట్ సరస్సు, నెలపట్టు పక్షుల అభయారణ్యం, లలిత్‌గిరి తదితర పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు కనెక్టివిటీ మెరుగుపడనుంది. రైల్వే పర్యావరణహిత, ఇంధన సామర్థ్యం కలిగిన రవాణా మార్గమని కేంద్రం తెలిపింది. ఈ ప్రాజెక్టుల వల్ల ఏటా సుమారు 13 కోట్ల లీటర్ల చమురు దిగుమతి తగ్గడంతో పాటు 65 కోట్ల కిలోల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలు తగ్గుతాయని అంచనా వేసింది. ఇది సుమారు 2.60 కోట్ల చెట్లను నాటినంత ప్రయోజనంతో సమానమని పేర్కొంది.

**బిహార్‌లో ఎన్‌హెచ్-22 విస్తరణ**

ఇక బిహార్‌లో ముజఫర్‌పూర్-సీతామఢి-సోన్బర్సా మధ్య 82.578 కి.మీ. పొడవైన ఎన్‌హెచ్-22ను నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్?ఏఎం)లో చేపట్టే ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.3,590.73 కోట్లు. ఈ రహదారి భారత్-నేపాల్ సరిహద్దులోని సోన్బర్సాను ముజఫర్‌పూర్‌లోని ఎన్‌హెచ్-27తో అనుసంధానించనుంది. దీంతో ముజఫర్‌పూర్, బరౌనీ వంటి ఆర్థిక కేంద్రాలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గంగానది పరివాహక ప్రాంతంలోని సరుకు రవాణా కేంద్రాలకు అనుసంధానం బలోపేతం కానుంది. నేపాల్ సరిహద్దులోని భిఠామోర్ ల్యాండ్ పోర్టు ద్వారా ప్రయాణికులు, సరుకుల రాకపోకలకు కూడా ఈ రహదారి కీలకం కానుంది.

**ఏడు వంతెనలు- మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు**

ప్రాజెక్టులో ఏడు ప్రధాన వంతెనలు, మూడు రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు ఉన్నాయి. వీటిలో బాగ్మతీ నదిపై 340 మీటర్ల పొడవైన ప్రధాన వంతెన కూడా ఉంది. ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు 1,170 మీటర్లు, 270 మీటర్ల పొడవైన రెండు ఫ్లైఓవర్లు నిర్మించనున్నారు. ముజఫర్‌పూర్, ముక్సుద్‌పూర్, రున్నీ సైద్‌పూర్, తుమ్మా, డుమ్రా, భూతాహీ, సోన్బర్సా వంటి జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించి.. సురక్షితమైన, వేగవంతమైన రాకపోకలకు ఈ ప్రాజెక్టు దోహదపడుతుందని కేంద్రం తెలిపింది.

## పీఎం కేర్స్ నిధులతో పాఠశాలలను అభివృద్ధి చేయాలి

పీఎం కేర్స్ నిధులపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల మౌలిక వసతులు మెరుగుపర్చేందుకు పీఎం కేర్స్ ఫండ్‌లోని నిధులను వినియోగించాలని డిమాండ్ చేశారు. తాను నిజంగానే కేర్ తీసుకుంటున్నానని ప్రధాని నరేంద్ర మోదీ నిరూపించుకోవాలని అన్నారు. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్లు, తరగతి గదుల్లో బెంచీలు, తాగునీరు వంటి కనీస సదుపాయాల కోసం దేశంలోని పిల్లలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పీఎం కేర్స్ ఫండ్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్నప్పుడు వాటిని పాఠశాలల అభివృద్ధికి ఎందుకు ఉపయోగించకూడదని ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'తాజా ఆడిట్ నివేదిక ప్రకారం, 2025 మార్చి 31 నాటికి పీఎం కేర్స్ ఫండ్? మొత్తం నిల్వ రూ.8,452 కోట్లుగా ఉంది. అంతకుముందు ఏడాది ఈ మొత్తం రూ.7,173 కోట్లుగా ఉంది. పాఠశాలలకు వెళ్లేందుకు సరైన రోడ్లు, తరగతి గదుల్లో బెంచీలు, తాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొత్త పాఠశాలల కోసం ఈ నిధులను ఎందుకు ఉపయోగించడం లేదు? ఒక మంచి మౌలిక వసతులతో కూడిన మోడల్ స్కూల్ నిర్మాణానికి సుమారు రూ.8 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేస్తే, రూ.8,500 కోట్లతో వెయ్యికి పైగా హైటెక్ పాఠశాలలను నిర్మించే అవకాశం ఉంది. కానీ అలా జరగడం లేదు. ఇటువంటి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు' అని దీప్కే ప్రశ్నించారు.

**గ్రామీణ పాఠశాలల్లో దుస్థితి**

మహారాష్ట్రలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇటీవల తాను సందర్శించిన పాఠశాలల్లో పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయని దీప్కే ఆరోపించారు. కనీస సౌకర్యాలు ఎందుకు లేవని అధికారులను ప్రశ్నించగా, నిధుల కొరత ఉందని సమాధానం ఇచ్చారని తెలిపారు. ఒకవైపు పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించేందుకు నిధులు లేవని అధికారులు చెబుతుండగా, మరోవైపు పీఎం కేర్స్ ఫండ్‌లో వేల కోట్ల రూపాయలు ఉన్నాయని ఆయన అన్నారు. ఆ నిధులను పిల్లల విద్య కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మరో పోస్ట్?లో గ్రామీణ పాఠశాలల దుస్థితిని చూపించేలా మురికిగా ఉన్న మరుగుదొడ్డి, శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనం ఫొటోలను కూడా దీప్కే సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారు. పీఎం కేర్స్ నిధులను మంచి పనికి ఉపయోగించవచ్చు అంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పీఎం కేర్స్ నిధులను ప్రజల కోసం, ముఖ్యంగా పేద పిల్లల విద్య, పాఠశాలల అభివృద్ధి కోసం ఉపయోగించాలని దీప్కే ప్రధాని నరేంద్ర మోదీని కోరారు. పిల్లలు మంచి పాఠశాలలు, మెరుగైన సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని, అందుబాటులో ఉన్న నిధులను వారి భవిష్యత్తు కోసం వినియోగించాలని అన్నారు. ప్రధాని నిజంగా పిల్లల గురించి పట్టించుకుంటున్నారని చూపించాలని వ్యాఖ్యానించారు. తాజా ఆడిట్ నివేదిక ప్రకారం, పీఎం కేర్స్ ఫండ్‌లోని మొత్తం రూ.8,452 కోట్లలో సుమారు రూ.7,846 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నాయని, మరో రూ.605 కోట్లు సేవింగ్స్ బ్యాంక్ ఖాతాల్లో ఉన్నాయని వెల్లడైంది.

## 2027 ఎన్నికలే లక్ష్యం..

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళిత-బ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు.

ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్ చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధించిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. అలాగే, కేంద్రం ఎన్నికల సంఘానికి సంబంధించిన వ్యవహారాలను సైతం ఆయనే పర్యవేక్షిస్తారని మాయావతి ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మిశ్రా పాత్ర అత్యంత కీలకం కానుందని ఆమె స్పష్టం చేశారు. పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళిత-బ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు.

ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్ చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధించిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. అలాగే, కేంద్రం ఎన్నికల సంఘానికి సంబంధించిన వ్యవహారాలను సైతం ఆయనే పర్యవేక్షిస్తారని మాయావతి ప్రకటించారు. రాబోయే ఎన్నికల్లో మిశ్రా పాత్ర అత్యంత కీలకం కానుందని ఆమె స్పష్టం చేశారు. పూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి తన వ్యూహాలకు పదును పెట్టారు. 2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా, గతంలో 2007లో తనకు చారిత్రక విజయాన్ని అందించిన "దళిత-బ్రాహ్మణ" సామాజిక సమీకరణాన్ని ఆమె తిరిగి తెరపైకి తెస్తున్నారు. వరుస ఓటములతో కుదేలైన పార్టీని గట్టెక్కించేందుకు ఈ పాత ఫార్ములానే సరైన మార్గమని ఆమె విశ్వసిస్తున్నారు.

ఈ వ్యూహంలో భాగంగా, పార్టీలో కీలక నేత, తన అత్యంత సన్నిహితుడైన సతీశ్ చంద్ర మిశ్రాకు మాయావతి అదనపు బాధ్యతలు అప్పగించారు. బీఎస్పీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న ఆయన, ఇకపై పార్టీకి సంబంధించిన లీగల్, మీడియా విభాగాలకు కూడా నేతృత్వం వహించనున్నారు. అలాగే, కేంద్రం ఎన్నికల సంఘానికి సంబంధించిన వ్యవహారాలను సైతం ఆయనే పర్యవేక్షిస్తారని

# చీని తోటల్లో నవధాన్యాల సాగు పరిశీలన

**-జిల్లా మేనేజర్ యస్ వి ప్రవీణ్**





లింగాల తగిలించే వార్త ఆగస్టు 20

లింగాల మండలం అంకె వానిపల్లి గ్రామములో ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్ వి ప్రవీణ్ కుమార్ చీని తోటలను విస్తరంగా పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు దుద్దుకుంటా గోపాల్ రెడ్డి ప్రధాన పంట చీనిలో 10 ఎకరాలలో నవధాన్యాల సాగుచేసిన పంట పొలాలను పరిశీలించడం జరిగింది. అదేవిధంగా గ్రామ రైతులందరికీ సభ సమావేశం ఏర్పాటులో రైతులకు నవధాన్యాల పిఎండిఎస్ సాగువలన ఉపయోగాలను క్లుప్తంగా వివరించారు. నవధాన్యాలు వేయడం వలన భూమి గుల్లబారి వర్షపు నీటిని పట్టి ఉంచగలిగే సామర్థ్యం కలిగి ఉంటుందని అదేవిధంగా భూసారాన్ని కొట్టుకుపోకుండా ఉపయోగపడుతుంది వర్షం లేక పశువులకు మేత లేక ఇబ్బంది పడుతున్న ఈ సమయంలో దానాగా కూడా ఉపయోగపడుతుందని రైతులకు వివరించి ప్రతి ఒక్క రైతు కూడా ఈ పద్ధతిని పాటించాలని తెలియజేశారు .అదేవిధంగా కలెక్టర్ ఆదేశాల ప్రకారం స్మార్ట్ కిచెన్ విజిట్ చేయడం జరిగింది. అదేవిధంగా కాలేజీలో ప్రిన్సిపాల్ ను కలిసి స్మార్ట్ కిచెన్ వండిన వంటలుఈరోజు తిన్న ఆహార పదార్థాలు ఎలా ఉన్నాయి అని పిల్లలను అడిగి తెలుసుకోవడం జరిగింది. చిన్న కూడలా గ్రామపంచాయతీలో రైతులతో కలిసి అరటి చీని పంటల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఏ నరసింహారెడ్డి మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ రామాంజనేయులు,డిఎంఎంటి యామినీ లత, పి ఆర్ పి జయ నాయక్, ఇంటర్నల్ కమిటీ రిసోర్స్ పర్సన్స్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

# పులివెందుల అభివృద్ధే లక్ష్యం-ప్రజా సౌకర్యాలే ప్రథమ ప్రాధాన్యం.

**-రాజీవ్ గాంధీ కాలనీ సమస్యలపై తక్షణమే స్పందించిన వైఎస్ మనోహర్ రెడ్డి**





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 20 పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీ,రాజారెడ్డి కాలనీల మధ్య జరుగుతున్న నేషనల్ హైవే రింగ్ రోడ్డు పనుల వల్ల కాలనీవాసులకు ఎదురవుతున్న సమస్యలను మున్సిపల్ ఇన్‌ఛార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?నేషనల్ హైవే పనుల కారణంగా రాజీవ్ గాంధీ కాలనీ రోడ్డుకు గ్రావెల్ అడ్డంగా పడటంతో పాటు, మెయిన్ రోడ్డులోని యూజీడీ పైప్‌లైన్ దెబ్బతిని రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని స్థానికులు గురువారం ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసుల వినతిపై వైఎస్ మనోహర్ రెడ్డి వెంటనే స్పందించారు.?పులివెందుల మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్ రెడ్డి,కులాయప్పలతో కలిసి ఆయన నేరుగా రాజీవ్ గాంధీ కాలనీకి చేరుకున్నారు. అక్కడ జరుగుతున్న రింగ్ రోడ్డు పనులను పరిశీలించి, సంబంధిత ఇంజనీర్లు మరియు కాంట్రాక్టర్లను పిలిపించి మాట్లాడారు. కాలనీ ప్రజలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణమే దెబ్బతిన్న పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని, రోడ్డుకు అడ్డంగా ఉన్న గ్రావెల్‌ను తొలగించి పనులు సజావుగా పూర్తి చేయాలని అధికారులను,కాంట్రాక్టర్లను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# రైతుల సాగునీటి కోసం ?లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు

**-రూ. 8 కోట్ల నిధులు మంజూరు**

**-మారెడ్డి జోగిరెడ్డి**




పులివెందుల కదిలించే వార్త ఆగస్టు20

పులివెందుల నియోజక వర్గంలో రైతుల సాగు, తాగునీటి అవసరాల నిమిత్తం యుద్ధప్రాతిపదికన చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు, నిధుల మంజూరుపై తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి పులివెందుల టీడీపీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు నీరందించేందుకు చేపట్టిన చర్యలు, చెరువుల పునరుద్ధరణ పురోగతిని ఆయన వివరించారు.రైతుల సాగునీటి అవసరాల నిమిత్తం పులివెందుల టీడీపీ ఇంచార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి ) చొరవతో జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ వెంటనే ?8 కోట్ల నిధులను మంజూరు చేశారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నాయంచెరువు నుంచి ప్రారంభమై వేములకొత్తపల్లె, బక్కంబాయి, వెలమావారపల్లె, కొండమ్మ కుంట తదితర చెరువులను నింపుతుంది. దీని ద్వారా వేములకొత్తపల్లె, గిడ్డంగివారిపల్లె, చింతరాంపల్లె, కుప్పాలపల్లె గ్రామాల్లోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుబాటులోకి వస్తుంది.వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలోని చెరువులను నింపుతున్నామని, మొత్తం 20 స్కీమ్‌లలో ఇప్పటికే 16 పూర్తి చేశామని తెలిపారు. మిగిలిన 4 చెరువులకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్ స్పేర్ పార్ట్స్ సమస్య 2-3 రోజుల్లో పరిష్కరించి నీరు విడుదల చేస్తామని స్పష్టం చేశారు.పీబీసీ పరిధిలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు పత్తి పంటకు నీరు అందించడంతో పాటు చాగలేరు, నాగూరు, నందిపల్లె చెరువులను నింపడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే సాంకేతిక సమస్యలు పరిష్కారమైన గుణకనపల్లె స్కీమ్‌తో పాటు, ట్రయల్ రన్ పూర్తయిన మొబ్బుచింతలపల్లె పథకం ద్వారా కూడా త్వరలోనే గ్రామాలకు నీటి సరఫరా ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ అమర్నాథ్ యాదవ్ ఇతర టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ఎత్తిపోతల పథకం ఎవరికోసం?

**-చెన్నై తాగునీటి కోసమా?**

**-ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి సూటి ప్రశ్న**



అమరావతి, పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 20

రాయలసీమ ఎత్తిపోతల పథకం అసలు రాయలసీమ రైతుల సాగునీటి అవసరాల కోసమా లేక చెన్నై తాగునీటి కోసమా అని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.శాసనమండలి సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.గత పాలకులు ఎలాంటి పర్యావరణ అనుమతులు (ఎన్విరాన్మెంట్ క్లియరెన్సెస్ ), కేంద్ర జలవనరుల సంఘం (సిడబ్ల్యుసి) అనుమతులు తీసుకోకుండానే 2020లో దాదాపు రూ.3,800 కోట్ల ప్రజాధనంతో రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించారని గుర్తుచేశారు.పనులు మొదలైన కొద్ది నెలల్లోనే (అక్టోబర్ 2020లో) నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (ఎన్జీటీ) స్టే విధించినప్పటికీ,ఆ స్టే ఎత్తివేతకు కనీస ప్రయత్నాలు చేయలేదని ఆరోపించారు.పర్యావరణ అనుమతుల కోసం కేంద్ర 'పరివేశ్' పోర్టల్‌లో 2024 జూన్ వరకు సంబంధిత పత్రాలను సైతం అప్‌లోడ్ చేయలేదని విమర్శించారు.గత ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 364ను ప్రస్తావిస్తూ అందులో రాయలసీమ సాగునీటి కంటే చెన్నై తాగునీటి అవసరాల కోసమే ప్రాజెక్టును ప్రస్తావించారని ఎమ్మెల్సీ సభ దృష్టికి తెచ్చారు.గతంలో ఎన్టీ రామారావు హయాంలో తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా చెన్నైకి తాగునీరు అందించేందుకు తమిళనాడు ప్రభుత్వం ప్రాజెక్టు ఖర్చులో సగం భరించిందని,కానీ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏపీ ప్రజల సొమ్ము రూ.3,800 కోట్లను ఏ ప్రాతిపదికన ఖర్చు చేసిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాయలసీమ ప్రజల ప్రయోజనాలను గాలికొదిలేసి,ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ఆయన మండిపడ్డారు.

# రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా కాంగ్రెస్ పార్టీ కేకేసి నాయకులు



కడప ఆగస్టు 20 కదిలించే వార్త

దివంగత ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ, కేకేసి నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి ఆదేశాల మేరకు, కేకేసి జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ.. నేడు ప్రజలు అనుభవిస్తున్న అనేక సౌకర్యాలు, అభివృద్ధి ఫలాలు రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్ర మం లో మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ బాషా, మైనార్టీ జిల్లా అధ్యక్షులు రాహమతుల్లా ఖాన్, డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు సిరాజుద్దీన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సుధాకర్, డీసీసీ కార్యదర్శి అబూ తలహా, మైనార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పఠాన్ ఖాదర్ ఖాన్, కేకేసీ నగర అధ్యక్షులు షామీర్ హుస్సేన్, కేకేసీ నగర ప్రధాన కార్యదర్శి జాబీర్ అలీ, రఫీఖ్ ఖాన్ (ఎన్నారై), మస్తాన్ వల్లి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు హర్షణీయం



వేముల కదిలించే వార్త ఆగస్టు 20

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించడం హర్షణీయమని వేముల మండల క్లస్టర్ కో కన్వీనర్ కూనపూరి శివరామ్ పేర్కొన్నారు. వేములలోని తన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీల రాజకీయ సాధికారతకు ఈ నిర్ణయందోహదపడుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత నందమూరి తారక రామారావు బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యం కల్పించేందుకు అనేక చర్యలు చేపట్టారని గుర్తుచేశారు.ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బీసీల అభ్యున్నతికి ప్రాధాన్యమిస్తున్నారని శివరామ్ అన్నారు. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లతో గ్రామస్థాయి నుంచి బీసీ నాయకత్వం బలోపేతమవుతుందని పేర్కొన్నారు. పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లలో బీసీలకు మరింత ప్రాతినిధ్యం లభిస్తుందని తెలిపారు.బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం ద్వారా వారి సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్లడంతోపాటు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వామ్యం పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా యువతకు రాజకీయాల్లో అవకాశాలు లభిస్తాయని అన్నారు.బీసీల సంక్షేమం, సాధికారతకు కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని తెలిపారు. 34 శాతం రిజర్వేషన్లు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు బీసీల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## 150 మంది చిన్నారులకు పండ్లు, ఆహార పదార్థాల పంపిణీ



కడప/మహబూబ్‌నగర్: ఆగస్టు 20 కదిలించే వార్త ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మహబూబ్‌నగర్ రీజనల్ చైర్మన్ ఎం.డి. సాధిక్ అలీ అన్నారు.గురువారం మహబూబ్‌నగర్‌లోని సన్నిధి అసారా విద్యార్థుల వసతి కేంద్రంలో సంస్థ ఆధ్వర్యంలో 150 మంది చిన్నారులకు పండ్లు, బ్రెడ్, పౌష్టికాహారం, నిత్యావసరాలు, విద్యార్థి సామగ్రిని పంపిణీ చేశారు. చిన్నారుల సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు డ్రాయింగ్ చార్టులు, కలర్ పెన్సిళ్లు కూడా అందజేశారు.ఈ సందర్భంగా సాధిక్ అలీ మాట్లాడుతూ మానవ హక్కులు మాటల్లో కాకుండా సేవా కార్యక్రమాల్లో కనిపించాలని అన్నారు. సేవ చేయడానికి సంపద కంటే మంచి మనసు ముఖ్యమని, ప్రతి ఒక్కరూ తమకు తోచినంతలో నిరుపేదలు, అనాథ చిన్నారులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ టౌన్ చైర్మన్ ఎం. లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ మేయర్ అభ్యర్థిగా అఫ్సర్ ఖాన్‌కు అవకాశం కల్పించాలి.




కడప, ఆగస్టు 20: కదిలించే వార్తకడప నగర మేయర్ అభ్యర్థిగా టీడీపీ తరఫున అఫ్సర్ ఖాన్‌కు అవకాశం కల్పించాలని కోరుతూ టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి అస్మా ఖాన్ ఆధ్వర్యంలో టీడీపీ నేతలు గురువారం కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా అఫ్సర్ ఖాన్ తనకు టీడీపీ మేయర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని పుత్తా నరసింహారెడ్డిని కోరారు. అలాగే టీడీపీ యూత్ లీడర్, బలిజ సంఘం నాయకుడు గండికోట విజయకుమార్ మాట్లాడుతూ రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో బలిజ సామాజిక వర్గానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.వారి విజ్ఞప్తులపై పుత్తా నరసింహారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, అభ్యర్థిత్వానికి సంబంధించిన అంశాన్ని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.పుత్తా నరసింహారెడ్డిని కలిసిన వారిలో మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, కడప జిల్లా మార్కెట్ యార్డ్ మాజీ ఉపాధ్యక్షుడు చెన్నంశెట్టి మురళీకృష్ణ, టీడీపీ నేత కే. జనార్ధన్ రెడ్డి, పలువురు మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థి సంఘాలు, మీడియాపై నిషేధం ఎత్తివేయాలి

**-విద్యార్థి సంఘాల డిమాండ్**

కడప/తాడేపల్లి ఆగస్టు 20 కదిలించే వార్త సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని వసతి గృహాల్లోకి విద్యార్థి సంఘాలు, మీడియా ప్రతినిధులు ప్రవేశించకుండా నిషేధిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ ( ఏఐఎస్బి ) కన్వీనర్ జాల జయవర్ధన్, ప్రగతిశీల విద్యార్థి సంఘం ( పి ఎస్ యు) రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం ( పి ఆర్ ఎస్ వై ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ కె. శంకర్ డిమాండ్ చేశారు.గురువారం తాడేపల్లిలోని సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ సుధాను కలిసి విద్యార్థి సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో విద్యార్థి సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నాయని తెలిపారు. నాణ్యమైన భోజనం, వసతి, తాగునీరు, విద్యా సౌకర్యాలు, పారిశుధ్యం, భద్రత వంటి అంశాల్లో విద్యార్థులకు సమస్యలు ఎదురైతే వాటిని గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం విద్యార్థి సంఘాల బాధ్యత అని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ జారీ చేసిన నిషేధ ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను స్వేచ్ఛగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లే హక్కును కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



## శ్రావణమాస గురువారం సాయిబాబాకి విశేష పూజలు అభిషేకాలు

**-ప్రత్యేక అలంకారంలో సాయినాథుడు**

**-ఆలయ అభివృద్ధికి సహకరించండి**

**-ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 20పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో శ్రావణమాస గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

### ఆలయ అభివృద్ధికి సహకరించండి

ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభివృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారాలు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం...
## ప్రజల పక్షాన నిరంతరం పోరాటమే మా ధ్యేయం!

**-గ్రామసభ -- రీ సర్వే సమావేశం**

**-టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు శ్రీ పేర్ల పార్థసారథి రెడ్డి**




వేముల కదిలించే వార్త ఆగస్టు 20 ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల పక్షాన నిరంతరం పోరాటమే మా ధ్యేయమని టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి పేర్కొన్నారు గురువారం.వేముల మండలంలోని సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామసభ రీ సర్వే సమావేశానికిలిలి ఎమ్మార్వో తో కలిసి టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి హాజరై, రీ సర్వేకు సంబంధించిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంబంధిత అధికారుల తో ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, భూ సమస్యలకు పారదర్శకంగా పరిష్కారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది టిడిపి నాయకులు పాల్గొన్నారు

## భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీక

**-జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాలి**

**- ఆరోపణలపై విచారణ జరిపి చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి**

**- దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్**



కదిలించే వార్త పులివెందుల ఆగస్టు 20

భారత జాతీయ పతాకం దేశ సార్వభౌమత్వానికి, స్వాతంత్ర్యానికి, ఐక్యతకు, కోట్లాది భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీక అని దళిత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం అయిన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూమగధ న్యూస్‌కు సంబంధించిన యాంకర్ ఎస్.ఎన్. లక్ష్మి భారత జాతీయ పతాకాన్ని అవమానించారని వస్తున్న ఆరోపణలను ప్రభుత్వం, సంబంధిత అధికారులు తీవ్రంగా పరిగణించి, ఘటనకు సంబంధించిన పూర్తి వాస్తవాలపై నిష్పక్షపాత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.జాతీయ పతాకం ఏ ఒక్క వ్యక్తికి, వర్గానికి లేదా సంస్థకు చెందినది కాదని, అది యావత్ భారతదేశ గౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ రక్షణలో ప్రాణాలు అర్పించిన సైనికుల వీరత్వం, భారత ప్రజల ఐక్యతకు జాతీయ పతాకం ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఆరోపణలు నిజమని విచారణలో తేలితే, జాతీయ పతాక గౌరవానికి సంబంధించిన అమలులో ఉన్న చట్టాల ప్రకారం బాధ్యులపై కఠినమైన చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలి అని ఆయన డిమాండ్ చేశారు. వ్యక్తులు ఎవరైనా, సంస్థలు ఏవైనా దేశ గౌరవం విషయంలో చట్టం ముందు అందరూ సమానమేఅని ఆయన అన్నారు.అదే సమయంలో ఈ అంశాన్ని ఆధారంగా చేసుకుని సమాజంలో విద్వేషాలు లేదా ఉద్రిక్తతలు పెంచకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. నిర్ధారణ కాని సమాచారాన్ని ప్రచారం చేయకుండా, వాస్తవాలను అధికారిక విచారణ ద్వారా నిర్ధారించి ప్రభుత్వం పారదర్శకంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.దేశం ముందు వ్యక్తులు తరువాత.

జాతీయ పతాక గౌరవం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు.

## గుణకణపల్లిలో లిఫ్ట్ ఇరిగేషన్,బోర్ రీఛార్జ్ పాయింట్ల ప్రారంభం

**-టీడీపీ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి**



లింగాల కదిలించే వార్త ఆగస్టు 20:

వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నియోజకవర్గ పరిధిలోని లింగాల మండలం గుణకణపల్లి గ్రామానికి లింగాల కుడికాలువ నుంచి ఏర్పాటు చేసిన ఎత్తిపోతల (లిఫ్ట్) పథకాన్ని టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గుణకణపల్లి గ్రామంలో రైతుల బోర్లు రీఛార్జ్ అయ్యేందుకు ప్రత్యేకంగా కొన్ని బోర్ రీఛార్జ్ పాయింట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కాలువ నుంచి ఎత్తిపోతల ద్వారా వచ్చే నీటిని ఈ రీఛార్జ్ పాయింట్లలోకి మళ్లించడం వల్ల పరిసర ప్రాంతాల్లోని రైతుల వ్యవసాయ బోరు బావుల్లో నీటి మట్టం గణనీయంగా పెరుగుతుందని స్పష్టం చేశారు.?కొండలు,గుట్టలు ఉన్న ఎత్తైన ప్రదేశాలకు నేరుగా కాలువల ద్వారా లేదా గ్రావిటీ ద్వారా నీరు పారించడం సాధ్యం కాని చోట్ల ఈ రీఛార్జ్ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు.?గతంలో నిలిచిపోయిన ఈ పనులను జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి కాంట్రాక్టర్ శివప్రకాష్ రెడ్డి సహకారంతో రైతు ప్రయోజనాల దృష్ట్యా పూర్తి చేయించినట్లు వివరించారు.?గుణకణపల్లిలో చేపట్టిన ఈ ప్రయోగం విజయవంతమైతే,పులివెందుల నియోజక వర్గం లోని మెట్ట, గుట్టల ప్రాంతాలన్నింటిలోనూ ఇదే తరహా ప్రాజెక్టులను విస్తరించి రైతాంగాన్ని ఆదుకుంటామని ఆయన తెలిపారు.?ఈ కార్యక్రమంలో టీబీపీ హెచ్ఎల్‌సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్నాథ్ యాదవ్ మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడమేవైయస్ అవినాష్ రెడ్డి ధ్యేయం

**-మున్సిపల్ ఇంచార్జి వైఎస్ మనోహర్ రెడ్డి**





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 20

పులివెందుల మున్సిపల్ పరిధిలోని 1 వ వార్డ్ పెద్దరంగాపురం గ్రామంలో నెలకొన్న త్రాగునీటి సమస్యను గ్రామ ప్రజలు పార్లమెంట్ సభ్యులు శ్రీ వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రజల సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించిన ఎంపీ శ్రీ వైఎస్ అవినాష్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టారు. దీంతో ఈరోజు 1 వ వార్డ్ పెద్దరంగాపురం గ్రామంలోని త్రాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది.

అదేవిధంగా గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామని వైయస్ మనోహర్ రెడ్డి తెలిపారు.

గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా నిరంతరం కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు.

ప్రజల కష్టం తెలిసిన నాయకత్వం

సమస్య విన్న వెంటనే స్పందించే నాయకత్వం

పరిష్కారం చూపే నాయకత్వం అవినాష్ అన్నగారి నాయకత్వం...ప్రజల కోసం... ప్రజల పక్షాన... ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తామని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి ,పులివెందుల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి,మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నాగి రెడ్డి,నాగేశ్వర రెడ్డి,స్టోర్ అంకిరెడ్డి, చంద్ర,రఫీ తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పాఠశాలకు నూతన భవనం,మంజూరయ్యేలా కృషి చేస్తా

**-శిథిలావస్థలో 69 ఏళ్ల నాటి స్కూల్ భవనం**

**-నూతన భవన నిర్మాణానికి హామీ ఇచ్చిన జడ్పీటిసి మారెడ్డి లతారెడ్డి**





పులివెందుల రూరల్ కదిలించే వార్త ఆగస్టు 20

పులివెందుల మండల పరిధిలోని ఆర్. తుమ్మలపల్లె గ్రామంలోని ప్రాథమిక పాఠశాల (ఎలిమెంటరీ స్కూల్) భవనం తీవ్ర శిథిలావస్థకు చేరింది. దాదాపు 69 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనంలోని దూలాలు పూర్తిగా విరిగిపోయి, ఏ క్షణంలో కూలిపోతుందో తెలియని ప్రమాదకర స్థితికి చేరుకుంది. పైకప్పుకు తాత్కాలికంగా పిల్లర్ల సపోర్టు ఏర్పాటు చేసినప్పటికీ, వర్షం పడినప్పుడల్లా పైకప్పు నుంచి నీరు కారుతుండటంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర భయాందోళనల మధ్య కాలం గడుపుతున్నారు.ఈ విషయాన్ని పులివెందుల మండల వైస్ ఎంపిపి విశ్వనాథ రెడ్డి స్థానిక ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, నాయకులు పులివెందుల జడ్పిటిసి మారెడ్డి లతారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను ఆర్ .తుమ్మల పల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డితో కలిసి పరిశీలించిన మారెడ్డి లత రెడ్డి మాట్లాడుతూ, ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పాఠశాలకు నూతన భవనం మంజూరయ్యేలా కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు.చిన్నారుల భవిష్యత్తు, భద్రత దృష్ట్యా "దీనిపై వెంటనే జిల్లా కలెక్టర్ , విద్యాశాఖ ఉన్నతాధికారులు మరియు విద్యాశాఖ మంత్రి స్పందించి, త్వరితగతిన నిధులు మంజూరు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని" స్థానిక ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు రామ్మోహన్ రెడ్డి గంగాధర్ రెడ్డి ఉపేంద్ర పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు...

## దోమల నివారణ, మలేరియా నియంత్రణపై అవగాహన

**-ప్రపంచ దోమల దినోత్సవం**

**-డాక్టర్ రోనాల్డ్ రాస్‌కు ఘన నివాళులు**







పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 20

పులివెందుల పట్టణంలోని నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ స్నేహ ప్రత్యూష, సబ్‌యూనిట్ అధికారి సిద్ధయ్య ఆధ్వర్యంలో నగరిగుట్టలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు దోమల నివారణ, మలేరియా నియంత్రణపై అవగాహన కల్పించారు.మలేరియా వ్యాధి దోమల ద్వారా వ్యాపిస్తుందని శాస్త్రీయంగా నిరూపించడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ రోనాల్డ్ రాస్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ స్నేహ ప్రత్యూష మాట్లాడుతూ...**

మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల సంభవిస్తుందని, వ్యాధి సోకిన ఆడ అనాఫిలిస్ దోమ కాటు ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని తెలిపారు. ప్రజలు దోమల కాటు నుంచి రక్షణ పొందేందుకు దోమతెరలు, దోమల నివారణకు ఉపయోగించే సాధనాలు, మందులను వినియోగించాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చని తెలిపారు.

సబ్‌యూనిట్ అధికారి సిద్ధయ్య మాట్లాడుతూ... మలేరియా నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, కాలువలు, నీటి తొట్టెలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర వాటిలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సాయంత్రం నుంచి తెల్లవారుజామున వరకు దోమల కాటు పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

జ్వరం, చలి, వణుకు, అధికంగా చెమటలు పట్టడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా సమీపంలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి మలేరియా పరీక్షలు చేయించుకోవాలని సిద్ధయ్య సూచించారు. మలేరియాను తొలిదశలో గుర్తించి తగిన చికిత్స తీసుకుంటే వ్యాధిని సమర్థవంతంగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు.ప్రజలందరూ ఆరోగ్య శాఖ చేపడుతున్న దోమల నివారణ, మలేరియా నియంత్రణ కార్యక్రమాలకు సహకరించి తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి హెప్సీభా, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొని డాక్టర్ రోనాల్డ్ రాస్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## ఎయిడ్స్ నియంత్రణ లక్ష్య సాధనలో అందరూ భాగస్వాములు కావాలి

**--డా. రాజేంద్ర ప్రసాద్**



పులివెందుల, ఆగస్టు 20:

జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ (.ఎన్ ఏ సి ఓ ) చేపట్టిన 95-95-95 లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని ౢాజ్యూఖీూ= కోఆర్డినేటర్ డా. రాజేంద్ర ప్రసాద్ సూచించారు. మొబిలేషన్ ఆఫ్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం పులివెందుల ఎయిడ్స్ నియంత్రణ విభాగాన్ని సందర్శించి, వివిధ సేవా కేంద్రాల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయనఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వేంపల్లి భాస్కర్ , మాట్లాడుతూ, మొదటి 95 ప్రకారం సమాజంలో హెచ్ ఐ వి తో జీవిస్తున్న వారిలో కనీసం 95 శాతం మంది తమ హెచ్ ఐ వి స్థితిని తెలుసుకునేలా పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. రెండవ 95 ప్రకారంహెచ్ ఐ వి పాజిటివ్‌గా నిర్ధారణ అయిన వారిలో 95 శాతం మంది యాంటీ రెట్రోవైరల్ థెరపీ ఆర్ట్ మందులను క్రమం తప్పకుండా వినియోగించాలని పేర్కొన్నారు. మూడవ 95 ప్రకారం ఆర్ట్ మందులు వాడుతున్న వారిలో 95 శాతం మందికి వైరల్ సప్రెషన్ సాధించాల్సిన అవసరం ఉందని వివరించారు. పర్యటనలో భాగంగా ఆయన ఐ సి టి సి,లింక్ ఆర్ట్ మరియు డి ఎస్ ఆర్ సి కేంద్రాలను సందర్శించి, రికార్డులను తనిఖీ చేసి సేవల నాణ్యతను మెరుగుపరిచేందుకు పలు సూచనలు చేశారు. అలాగే హెచ్ ఐ వి నిరోధక చర్యలు, పరీక్షలు, చికిత్స మరియు ఫాలోఅప్ సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రామ్ అధికారి వేంపల్లి భాస్కర్ , సీనియర్ ఎమ్ ఒఈ అధికారి నాగార్జున, సి పి ఓ ఆనంద్,ఐ సి టి సి కౌన్సిలర్ వెంకట సుబ్బయ్య, బదల్ వలి, లింక్ ఆర్ స్టాఫ్ నర్స్ ప్రేమమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ నాగేష్, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి,ప్రజల సంక్షేమమే లక్ష్యం

### - ప్రజా దర్బార్లో టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి




పులివెందుల కదిలించే వార్త

ఆగస్టు 20:పులివెందుల నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి,ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ప్రజా దర్బార్ లో స్పష్టం చేశారు.?పులివెందులలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోనలోవివిధ గ్రామాలు,పట్టణ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు తాగునీరు,రోడ్ల నిర్మాణం, పింఛన్లు,విద్యుత్ సమస్యలు మరియు రెవెన్యూ సంబంధిత సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు.అర్జీదారుల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పలు సమస్యలపై తక్షణమే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి,ఎటువంటి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీని నమోదు చేసుకుని, సమస్య పరిష్కారమయ్యే వరకు పర్యవేక్షిస్తామని తెలిపారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా పార్టీ కార్యకర్తగా,బాధ్యతగల నాయకుడిగా నిరంతరం అండగా ఉంటానని బీటెక్ రవి భరోసా ఇచ్చారు.నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం ప్రజాదర్బార్ నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# కాలువలు తీసి చెత్త ఎత్తడం మరిచారు!

### -10 రోజులుగా రోడ్లపైనే మురుగుకాలువల చెత్త.. పట్టించుకోని పంచాయతీ అధికారులు

### -దుర్వాసన, అపరిశుభ్రతతో ప్రజల ఇబ్బందులు.. చిన్నారులు, వృద్ధుల ఆరోగ్యంపై ఆందోళన





వేంపల్లె ఆగస్టు 20 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని మటన్ సెంటర్ నుంచి బండలుతున్న వీధి వరకు, ఆల్ హదీస్ మసీదు వెనుక భాగంలో ఇరువైపులా మురుగునీటి కాలువలను శుభ్రం చేసి పది రోజులు గడుస్తున్నా.. కాలువల్లో నుంచి తొలగించిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ కవర్లను మాత్రం పంచాయతీ సిబ్బంది ఎత్తుకెళ్లకపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించిన అనంతరం దాన్ని రోడ్డు పక్కనే వదిలేయడంతో ప్రస్తుతం ఆ చెత్త మళ్లీ వర్షం, మురుగునీటితో కలిసి పక్క కాలువల్లోకి చేరుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని చోట్ల చెత్తాచెదారం రోడ్లపైకి చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో పాటు పరిసర ప్రాంతాల్లో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది.చెత్త కుప్పల కారణంగా దుర్వాసన వెదజల్లుతోందని, దోమలు, ఈగలు వృద్ధి చెందే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని వారు పేర్కొంటున్నారు.కాలువల్లోని చెత్తను తొలగించినప్పటికీ దాన్ని అక్కడి నుంచి తరలించకపోవడంతో శుభ్రపరిచిన కాలువలు తిరిగి చెత్తతో నిండిపోయే పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. అధికారులు స్పందించి రోడ్లపై పేరుకుపోయిన చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వారు కోరుతున్నారు.ప్రజారోగ్యానికి సంబంధించిన అంశాన్ని అధికారులు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి చెత్తను పూర్తిగా తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# వేంపల్లె నుంచి ప్రపంచానికి శాంతి సందేశం!

### -ఘనంగా శాంతి ర్యాలీ విజయోత్సవ సభ
### -తెల్ల పావురాన్ని ఎగురవేసి శాంతి సందేశమిచ్చిన సీఐ నరసింహులు
### -ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి మూగజీవాలను కాపాడాలి: రాజారాం
### -ర్యాలీ విజయంపై మానవతా సంస్థ కృతజ్ఞతలు





వేంపల్లె ఆగస్టు 20 (కదిలించే వార్త):

శాంతి, సోదరభావం, మానవతా విలువలే సమాజ అభివృద్ధికి పునాది అని చాటుతూ మానవతా సంస్థ వేంపల్లె ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీ విజయోత్సవ సభ గురువారం ఘనంగా జరిగింది. శాంతి సందేశాన్ని ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.వేంపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నరసింహులు ప్రపంచ శాంతికి, స్వేచ్ఛకు ప్రతీకగా తెల్ల పావురాన్ని ఆకాశంలోకి ఎగురవేశారు. వేంపల్లి నేల నుంచి ప్రపంచవ్యాప్తంగా శాంతి సందేశం విస్తరించాలని ఆకాంక్షించారు. శాంతి, సోదరభావం ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పిలుపునిచ్చారు.మానవతా సంస్థ అడ్వైజరీ బోర్డు సభ్యుడు రాజారాం మాట్లాడుతూ శాంతియుత సమాజ నిర్మాణంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు. మనుషులు నిర్లక్ష్యంగా పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలను ఆవులు, ఇతర మూగజీవాలు ఆహారంగా తీసుకుని అనారోగ్యానికి గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని వీలైనంత వరకు తగ్గించి, వ్యర్థాలను బాధ్యతగా నిర్వహించాలని కోరారు. "శాంతి మన సమాజానికి అవసరం.. శుభ్రమైన పర్యావరణం మన భవిష్యత్తుకు అవసరం.. ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం.. మూగజీవాలను కాపాడుదాం" అని పిలుపునిచ్చారు.మానవతా సంస్థ అధ్యక్షుడు సుభాష్ మాట్లాడుతూ శాంతి ర్యాలీని విజయవంతం చేసిన పోలీసు శాఖ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలల కరస్పాండెంట్లు, సంస్థ సభ్యులు, వేంపల్లె ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ర్యాలీలో మనం వేసిన ప్రతి అడుగు వేంపల్లెలో శాంతికి ఒక అడుగు. ర్యాలీలో వినిపించిన శాంతి సందేశం ప్రతి ఇంటికి, ప్రతి పాఠశాలకు, ప్రతి కుటుంబానికి చేరాలి అని ఆయన ఆకాంక్షించారు.అలాగే శాంతి ర్యాలీ విశేషాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు మానవతా సంస్థ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మీడియా సహకారంతో శాంతి, మానవతా ధర్మం, సోదరభావం, పర్యావరణ పరిరక్షణ సందేశాలు మరింత మందికి చేరాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ శాశ్వత ఛైర్మన్ చక్రపాణి రెడ్డి, అధ్యక్షుడు సుభాష్, చల్లా బాలాజి, యోగేశ్వర బాబు, అడ్వైజరీ బోర్డు సభ్యులు రాజారాం, రంగారెడ్డి, రంగయ్య, అరవింద్, రామమునిరెడ్డి, కార్యవర్గ సభ్యులు, చైతన్య, ఉషాకిరణ్ పాఠశాలల ప్రతినిధులు, విద్యార్థులు, పోలీసు అధికారులు, మానవతా సంస్థ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు."మానవతే మన మతం.. శాంతియే మన లక్ష్యం!" అనే నినాదంతో విజయోత్సవ సభ ముగిసింది.

# రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు.. రాజనీతిజ్ఞుడు

### -యువత, మహిళల సాధికారతకు విశేష కృషి.. దేశంలో సాంకేతిక, సమాచార విప్లవానికి శ్రీకారం: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె ఆగస్టు 20 (కదిలించే వార్త):

భారతరత్న, మాజీ ప్రధాని, భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు స్వర్గీయ రాజీవ్ గాంధీ గొప్ప దార్శనికుడు, రాజనీతిజ్ఞుడని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. గురువారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ 83వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్లపాటు దేశ ప్రధానిగా, ఆరేళ్లపాటు ఏఐసీసీ అధ్యక్షుడిగా రాజీవ్ గాంధీ దేశానికి, కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. యువతను ప్రజాస్వామ్య ప్రక్రియలో మరింత భాగస్వాములను చేసేందుకు ఓటు హక్కు కనిష్ట వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించిన యువ పక్షపాతి రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు.స్థానిక సంస్థల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా మహిళా సాధికారతకు బాటలు వేశారని అన్నారు. స్థానిక సంస్థలకు రాజ్యాంగ సవరణల ద్వారా రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించి, మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధనకు రాజీవ్ గాంధీ పునాదులు వేశారని తులసిరెడ్డి వివరించారు.దేశంలో ఎలక్ట్రానిక్, సమాచార సాంకేతిక విప్లవానికి రాజీవ్ గాంధీ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆధునిక సాంకేతికతను దేశ అభివృద్ధికి వినియోగించాలన్న దూరదృష్టితో ఆయన తీసుకున్న నిర్ణయాలు భారత ప్రగతికి ఎంతో దోహదపడ్డాయని పేర్కొన్నారు.కేవలం 47 సంవత్సరాల స్వల్ప జీవితంలోనే దేశంపై తనదైన ప్రత్యేక ముద్ర వేసిన మహానేత రాజీవ్ గాంధీ అని తులసిరెడ్డి అన్నారు. దేశ సమైక్యత, సమగ్రత, సార్వభౌమత్వం కోసం ఎల్‌టీటీఈ ఉగ్రవాదుల చేతిలో ఆయన ఆత్మబలిదానం చేశారని గుర్తుచేశారు.శాంతి, జాతీయ సమైక్యత, మతసామరస్యాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో రాజీవ్ గాంధీ జన్మదినమైన ఆగస్టు 20ను భారత ప్రభుత్వం సద్భావనా దివస్‌గా ప్రకటించిందని తెలిపారు. రాజీవ్ గాంధీ జీవితం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు, ప్రతి భారతీయుడికి ఆదర్శం, అనుసరణీయం, మార్గదర్శకం, స్ఫూర్తిదాయకమని తులసిరెడ్డి కొనియాడారు.ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, వేంపల్లి మండల అధ్యక్షుడు రామకృష్ణ, వేముల మండల అధ్యక్షుడు చాగలేటి వెంకటేశు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, ఉత్తన్న, బద్రి, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## రీఛార్జ్ బోర్ పాయింట్లతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

### -రైతాంగ ప్రయోజనాలను సంరక్షించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతాం

### -పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి




లింగాల కదిలించే వార్త ఆగస్టు 20

రీఛార్జ్ బోరు పాయింట్లతో నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసే ప్రయత్నం చేస్తామని, రైతాంగ ప్రయోజనాలను సంరక్షించేందుకు ఇచ్చి అన్ని రకాల చర్యలను తీసుకుంటామని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మాగంటి రవీంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం తెదేపా నేతలు జోగి రెడ్డి, గడ్డం అమర్నాథ్, గంగాధర్ రెడ్డి మరి ఇతర లింగాల నేతలతో కలిసి లింగాల మండలం లింగాల కుడికాలువ నుండి గుణకణ పల్లి గ్రామాని కి లిఫ్ట్ స్కీమును టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పాడా నిధులతో రీఛార్జ్ పాయింట్ల అభివృద్ధికి చర్యలు తీసుకున్నప్పటికీ పాడా లో అవినీతి కారణంగా వాటిని నిలుపుదల చేయగా కూటమి ప్రభుత్వ నేతలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి కాంట్రాక్టర్ కి బిల్లుల విషయంలో హామీ ఇచ్చి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. గుణకన పల్లి గ్రామంలో బోర్ పాయింట్ లు రీఛార్జ్ కావడాని, రైతుల బోర్ల లో నీళ్లు ఎక్కడం కోసం గుణకణపల్లి గ్రామంలో కొన్ని బోర్ల రీఛార్జ్ పాయింట్లను ఏర్పాటు చేసామని, ఆ రీఛార్జ్ పాయింట్ లలోకి ఈ నీటిని పంపించేస్తే రైతుల బోర్ ల లో నీళ్లు పెరుగుతాయని, కొండలు గుట్టలు ప్రాంతాల్లో ఈ పద్ధతి చాలా ఉపయోగకరంగా ఉంటుందని గుణకణపల్లి గ్రామంలో ఈ స్కీము బాగా ఉపయోగపడితే, నియోజకవర్గంలోని కొండలు గుట్టలు ఉండే ప్రాంతాల్లో ఇదే తరహా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల మండల తెదేపా నేతలు, కార్యకర్తలు మరియు రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్‌పై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అర్ధరహితం

### -ముందుగా ఆర్ఎస్ఎస్ సేవా చరిత్రను తెలుసుకోవాలి

### -బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



వేంపల్లె ఆగస్టు 20 (కదిలించే వార్త):

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేస్తున్న విమర్శలు అర్థరహితమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. గురువారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీకి ఆర్ఎస్ఎస్‌పై ఉన్న అవగాహన లోపం ఆయన వ్యాఖ్యల ద్వారా మరోసారి బయటపడుతోందని విమర్శించారు.ఆర్ఎస్ఎస్‌ను విమర్శించే ముందు ఆ సంస్థ దేశం, సమాజం కోసం అందిస్తున్న సేవలను తెలుసుకోవాలని గాలి హరిప్రసాద్ సూచించారు. ప్రకృతి విపత్తులు, వరదలు, తుఫాన్లు సంభవించినప్పుడు, సామాజిక సేవ అవసరమైన సందర్భాల్లో వేలాది మంది స్వయంసేవకులు ప్రజలకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను ప్రజల్లో పెంపొందించడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యాల్లో ప్రధానమైనవని పేర్కొన్నారు. దశాబ్దాలుగా సమాజ సేవలో పనిచేస్తున్న స్వయంసేవకుల కృషిని విస్మరించి కేవలం రాజకీయ విమర్శల కోసం ఒక సంస్థను లక్ష్యంగా చేసుకోవడం సరికాదన్నారు.రాహుల్ గాంధీకి ఆర్ఎస్ఎస్‌పై భిన్నమైన అభిప్రాయం ఉండవచ్చని, అయితే రాజకీయ ఆరోపణలను వాస్తవాలుగా ప్రజల ముందు చూపించే ప్రయత్నం చేయకూడదని హరిప్రసాద్ అన్నారు. ఆర్ఎస్ఎస్‌ను విమర్శించడం ద్వారా బీజేపీని బలహీనపరచగలమని కాంగ్రెస్ భావిస్తే అది వారి రాజకీయ భ్రమేనని వ్యాఖ్యానించారు. "ఆర్ఎస్ఎస్‌పై ఆరోపణలు చేయడం కాదు.. ఆర్ఎస్ఎస్ చేసిన సేవలకు సమానంగా మీరు, మీ పార్టీ దేశానికి చేసిన సేవల జాబితాను ప్రజల ముందు పెట్టండి" అని రాహుల్ గాంధీని ఉద్దేశించి గాలి హరిప్రసాద్ సూటిగా ప్రశ్నించారు.దేశాన్ని విభజించే రాజకీయాల కంటే దేశాన్ని కలిపే సేవాభావమే అవసరమని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఆర్ఎస్ఎస్‌పై విమర్శలు చేసే ముందు ఆ సంస్థ సేవా చరిత్రను తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లక్ష్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లిలో విజిబుల్ పోలీసింగ్.. ఆక్రమణల తొలగింపు

### - ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఫుట్ పెట్రోలింగ్.. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం





వేంపల్లె, ఆగస్టు 20 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలో ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడంతో పాటు ట్రాఫిక్‌ను క్రమబద్ధీ కరించేందుకు విజిబుల్ పోలీసింగ్ చేపడుతు న్నామని వేంపల్లి సీఐ టి.నరసింహులు తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు పోలీసులతో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న ఆక్రమణలను పరిశీలించి, వాటిని తొలగించారు. రహదారులు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు వాహనాలు, ప్రజలు సురక్షితంగా రాకపోకలు సాగించేలా పర్యవేక్షిస్తున్నామని సీఐ తెలిపారు.పట్టణంలోని ప్రధాన రహదారులు, రద్దీ ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం అందుబాటులో ఉండేలా ఫుట్ పెట్రోలింగ్ కొనసాగిస్తామని చెప్పారు. ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కల్పించడం, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడం, ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడం విజిబుల్ పోలీసింగ్ ప్రధాన ఉద్దేశ్యమని వివరించారు.రోడ్లపై ఆక్రమణలు చేసి ప్రజలు, వాహనదారుల రాకపోకలకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదని సీఐ నరసింహులు హెచ్చరించారు. వ్యాపారులు, తోపుడు బండ్ల నిర్వాహకులు, వాహనదారులు పోలీసులకు సహకరించి రహదారులను స్వేచ్ఛగా ఉంచాలని సూచించారు.ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పట్టణంలో నిరంతరం పెట్రోలింగ్, పర్యవేక్షణ కొనసాగుతుందని సీఐ టి.నరసింహులు స్పష్టం చేశారు.

# కమల్ అమృత్ వాణి-233



ప్రకృతిః పాలనీయం నిత్యం జీవనస్య హి కారణమ్।
జలవాయుప్రదూషేణ నశ్యంతి జీవినాం సుఖమ్॥

తాత్పర్యం.

ప్రకృతే మన జీవనానికి ఆధారం.నీరు, గాలి, నేల, వృక్షాలు జీవరాశులన్నింటికీ అవసరమైనవి.

ప్రకృతిని అపరిమితంగా దోచుకోవడం భవిష్యత్తుకు ప్రమాదాన్ని తెస్తుంది.ప్రతి నీటి బొట్టును సంరక్షించడం మన బాధ్యత.చెట్లను కాపాడటం భావితరాలను కాపాడటమే.

కాలుష్యాన్ని తగ్గించడం ప్రతి పౌరుడి కర్తవ్యం కావాలి.ప్రకృతితో సమతుల్యంగా జీవిస్తేనే ఆరోగ్యకరమైన భవిష్యత్తు సాధ్యమవుతుంది.ప్రకృతిని రక్షించడం అంటే నిజానికి మన జీవితాన్నే రక్షించుకోవడం.

-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## భక్తుల రద్దీ దృష్ట్యా భారీ వాహనాలకు ఆంక్షలు

### -గండి క్షేత్రం మీదుగా భారీ వాహనాలకు అనుమతి లేదు: సీఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీప్రియ

వేంపల్లె ఆగస్టు 20 (కదిలించే వార్త):

శ్రావణమాసం రెండో శనివారం సందర్భంగా ఈ నెల 22న గండి క్షేత్రంలోని శ్రీ వీరాంజనేయ స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆర్కే వ్యాలీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, ఆర్కే వ్యాలీ (ఇడుపులపాయ) ఎస్ఐ శ్రీప్రియ తెలిపారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాయచోటి--వేంపల్లె ప్రధాన రహదారిలో గండి క్షేత్రం మీదుగా భారీ వాహనాల రాకపోకలకు అనుమతి ఉండదని వారు స్పష్టం చేశారు. ఈ మార్గంలో ప్రయాణించే భారీ వాహనదారులు ముందుగానే ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.వేంపల్లి వైపు నుంచి గండి క్షేత్రం వైపు వచ్చే భారీ వాహనాలను వీరన్నగట్టుపల్లి క్రాస్ వద్ద, రాయచోటి వైపు నుంచి వచ్చే వాహనాలను అద్దాలమర్రి చెక్‌పోస్ట్ వద్ద నిలిపివేయనున్నట్లు తెలిపారు.గండి క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు సీఐ, ఎస్ఐ తెలిపారు. వాహనదారులు, ప్రయాణికులు పోలీసులకు సహకరించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు."అంజన్న సేవలో భక్తులు.. భక్తుల సేవలో పోలీసులు" అనే స్ఫూర్తితో భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు.భక్తులు, వాహనదారులు పోలీసు శాఖ సూచనలను పాటించి ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని సీఐ శంకర్‌రెడ్డి, ఎస్ఐ శ్రీప్రియ కోరారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### -ఎంపీడీవో రామచంద్రారెడ్డి



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 20 మండలంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియ వేగంగా సాగుతోందని ఎంపీడీవో రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం మండల పరిధిలోని సోమిరెడ్డిపల్లె-3 సచివాలయంలో జరుగుతున్న ఎస్ఐఆర్ నిర్వహణ, పురోగతిని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారంలో భాగంగా ఫారం--6, ఫారం--7, ఫారం--8 ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిశీలన, క్షేత్రస్థాయి ధ్రువీకరణ, ఓటర్ల జాబితా నవీకరణ ప్రక్రియలు నిరంతరం కొనసాగుతున్నాయని వివరించారు. పెండింగ్‌లో ఉన్న నోటీసుల పంపిణీ, విచారణల ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణదేవరాయ వర్సిటీలో 'స్వచ్ఛ భారత్' క్లీన్‌నెస్ డ్రైవ్: ఈ నెల 29 నుంచి ప్రారంభం -- వీసీ ఆచార్య జ్యోతి కుమార్

అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 20 :శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో 'స్వచ్ఛ భారత్' కార్యక్రమంలో భాగంగా ఈ నెల 29వ తేదీ నుంచి 'క్లీన్‌నెస్ డ్రైవ్' చేపట్టనున్నట్లు విసి ఆచార్య జ్యోతి కుమార్ తెలిపారు. బుధవారం వర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి శనివారం వర్సిటీలోని ఉద్యోగులు, విద్యార్థులు కలిసి తమ తమ విభాగాలు (డిపార్ట్‌మెంట్లు) మరియు వాటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి శ్రమదానం నిర్వహిస్తారని వీసీ తెలిపారు. క్యాంపస్‌లో ఎక్కడికక్కడ చెత్త కుండీలు (డస్ట్‌బిన్లు) ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అలాగే వర్సిటీ అందాన్ని దెబ్బతీసేలా గోడలపై ఎటువంటి పోస్టర్లను అతికించకూడదని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వర్సిటీని శుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.యూనివర్సిటీకి ఐఎస్ఓ సర్టిఫికేషన్ దక్కించుకునేందుకు వీలుగా డిపార్ట్‌మెంట్ల ఎంబినేషన్ మరియు ప్రత్యేక సైన్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనివల్ల వర్సిటీలోకి అడుగుపెట్టే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకూ ఏ విభాగం ఎక్కడ ఉందో సులభంగా తెలుస్తుంది. హాస్టల్ విద్యార్థుల కోసం డైనింగ్ హాళ్లలో భోజనం చేసేందుకు కొత్త ప్లేట్లను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. దీనితో పాటు, విద్యార్థులకు మరింత పౌష్టికాహారాన్ని అందించేందుకు వారానికి ఒకసారి భోజనంలో గుడ్డు అందించే ఆలోచన చేస్తున్నామని ఆయన తెలిపారు.




# టీడీపీలోకి పలు కుటుంబాల చేరిక

### -'ఇంటింటికీ టీడీపీ'కి విశేష స్పందన.. పార్టీ కండువాలతో బీటెక్ రవి ఆహ్వానం



వేంపల్లె ఆగస్టు 20 (కదిలించే వార్త): వేంపల్లె పంచాయతీ పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో భాగంగా పలు కుటుంబాలు టీడీపీలో చేరగా, పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.టీడీపీ నాయకుడు రెడ్డి శివ ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన పలువురు కుటుంబ సభ్యులు టీడీపీలో చేరారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరవేయడమే లక్ష్యంగా 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని పార్టీలో చేరిన వారు పేర్కొన్నారు. పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జిగా బీటెక్ రవి నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వేంపల్లె పంచాయతీలో టీడీపీ విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా పనిచేయాలని బీటెక్ రవి పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో వేంపల్లె మండల ఇన్‌చార్జి అంజుగుట్ట రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, వీరభద్ర, దక్క రమేష్, తక్కాల షరీఫ్ గంగాధర్‌రెడ్డి, యాసీన్, పీవీ రమణ, తెలంగాణ వలి, షఫీ ఉల్లా, మహమ్మద్, జబీవుల్లా, ఫయాజ్ బాషా, రామ గంగిరెడ్డి , సూరి, శివకృష్ణారెడ్డి, గోగుల మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని వారు తెలిపారు.



# నోటీసుల పంపిణీకి బూత్ లెవెల్ ఏజెంట్లు సహకరించాలి.

### - నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం. జయకృష్ణ.



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 24 ఆగస్టు

తిరుపతి కమిషనర్ కార్యాలయంలోప్రత్యేక ఓటర్ల జాభితా సవరణ SIR లో భాగంగా ప్రస్తుతం నో మ్యాపింగ్ మరియు అనామలీస్ తార్కిక వ్యత్యాసాలు ఓటర్లకి నోటీసులను పంపిణీ చేస్తున్న అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్లు, అన్ని పార్టీల నాయకులు సహకరించాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం. జయకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం జాతీయ మరియు రాష్ట్రస్థాయి గుర్తింపు పొందిన పొలిటికల్ పార్టీల ప్రతినిధులతో నగరపాలక సంస్థ కార్యాలయం లో 167 తిరుపతి నియోజకవర్గ నమోదు అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ రివిజన్లో భాగంగా ప్రస్తుతం నో మ్యాపింగ్ మరియు అనాలిసిస్ ఓటర్ల కి నోటీసులను అధికారులు పంపిణీ చేస్తున్నారని, ఈ సందర్భంలో బూతుల ఏజెంట్లు బిఎల్వోలకు సహకరించాలని తెలిపారు. అలాగే నిర్దేశిత ప్రాంతంలో నోటీసులో కనబరిచిన తేదీ నాటికి నోటీసులో కనబరిచిన తేదీ మరియు ఆ సమయానికి ఈసీఐ నిర్దేశించినటువంటి 11 డాక్యుమెంట్లలో 1987 ముందు పుట్టినట్లయితే ఒక డాక్యుమెంట్, 1987 మరియు 2004 మధ్యన పుట్టినట్లయితే రెండు డాక్యుమెంట్లు మరియు 2004 తర్వాత జన్మించినట్లయితే 3 డాక్యుమెంట్లను విచారణలో సదరు ఓటర్ సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఆ యొక్క 11 డాక్యుమెంట్లు ఏమేమి అని క్షుణ్ణంగా వివరించారు. కొత్తగా ఏర్పాటు చేసినటువంటి 84 పోలింగ్ కేంద్రాలకు బూతులు ఏజెంట్ యొక్క వివరములను సమర్పించాలని రాజకీయ పార్టీ ప్రతినిధులను కోరారు. పూర్తిగా నడవలేని వారు, హాస్పిటల్లో ఉన్నవారు మరియు వికలాంగులు వారికి వర్చువల్ ద్వారా ఏరియా కండక్ట్ చేయడం జరుగుతుందని, మిగిలిన ఓటర్లు అందరూ కూడా ఎవరైతే నోటీసులు తీసుకున్నారు వారు ఫిజికల్ గా అటెండ్ కావాలని తెలిపారు. ఇప్పటివరకు పంపిణీ చేసినటువంటి నోటీసుల యొక్క వివరములు మరియు బ్యాలెన్స్ వివరములను వివరించారు. రాజకీయ పార్టీ ప్రతినిధిలో సలహాలు, సూచనలను స్వీకరించి, పలు సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, తహసిల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహసిల్దారు సుధాకర్ నాయక్, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# చెరగని జ్ఞాపకం ఛాయాచిత్రం ఘనంగా ఫోటోగ్రఫీ డే వేడుకలు.

తిరుపతి కదిలించే వార్త 20 ఆగస్టు

తిరుపతి ప్రెస్ క్లబ్ లో చరిత్రకు సాక్ష్యం ఛాయాచిత్రం. రెప్పపాటు కాలాన్ని కంటి ముందు నిలిపేది ఫోటో..ప్రతి మనిషి జీవితంలో ఛాయాచిత్రం అనేది ఓ చెరగని జ్ఞాపకమని తుడా చైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి, టీటీడీ పాలకమండలి సభ్యులు జి.భాను ప్రకాశ్ రెడ్డిలు అన్నారు.. బుధవారం ప్రెస్ క్లబ్ లో తిరుపతి జిల్లా ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వరల్డ్ ఫోటోగ్రఫీ డే వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి విచ్చేశారు. కెమెరా సృష్టికర్తల చిత్రపటానికి నివాళులర్పించారు. తరువాత కేకును కట్ చేసి ఫోటో జర్నలిస్టులకు తినిపించారు. అనంతరం సీనియర్ ఫోటో జర్నలిస్టులను సన్మానించారు. ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ సాంకేతికత ఎంత అందుబాటులోకి వచ్చిన సహజమైనటువంటి ఫోటోలకు ఎప్పటికీ విలువ గౌరవం ఉంటుందని అన్నారు.తనకు చిన్నతనం నుండి ఫోటోలు అంటే చాలా మక్కువ అని. పాత చిత్రాన్ని ఒకసారి చూసుకున్నప్పుడు మనసు పాత జ్ఞాపకాల్లోకి వెళ్ళిపోతుందని.. ఏదో తెలియని ఆనందం కలుగుతుందని అన్నారు. యాక్షన్ ఫోటోలు తీయడంలో తిరుపతి ఫోటో జర్నలిస్టులకు ఓ ప్రత్యేకత ఉందన్నారు..టిటిడి పాలక మండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ తనను సమాజానికి పరిచయం చేసిందే మీడియా రంగమని అందులో ప్రత్యేకించి ఫోటోగ్రాఫర్ల పాత్ర చాలా కీలకమైనదన్నారు. వారి సహకారాన్ని తాను ఎన్నడు మరువలేనని అన్నారు. ప్రొఫెషనల్ ఫోటో జర్నలిజంలో తిరుపతి ఫోటో జర్నలిస్టులు ఓ ప్రత్యేకత కలిగిన్నఉన్నారన్నారని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో తిరుపతి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మురళి,ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే గిరిబాబు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, కే రాధాకృష్ణ,ఆర్ లావణ్య కుమార్ లతోపాటు సూర్య ఫోటోగ్రాఫర్ ప్రవీణ్ కుమార్ శ్రీనివాసులు రాధాకృష్ణ పీటర్ సీనియర్ ఫోటో జర్నలిస్టులు వీడియో జర్నలిస్టులు పాత్రికేయులుపాల్గొన్నారు



# మలిరెడ్డి శివానంద రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా నిరాశ్రయులకు అన్నదానం

కడప ఆగస్టు 20 కదిలించే వార్త

తెలుగుదేశం పార్టీ కోశాధికారి, శ్రీ సాయి యువజన సేవా సంఘం చైర్మన్ మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి సోదరులు కీ.శే. మలిరెడ్డి శివానంద రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా గురువారం కడప జడ్పీ కాంపౌండ్‌లోని శ్రీ ప్రేమాలయ, పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని అన్నారు. తన సోదరుడు శివానంద రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని నిరాశ్రయులకు అన్నదానం చేయడం ద్వారా ఆయన ఆత్మకు శాంతి చేకూరుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా తన సోదరుడి జ్ఞాపకార్థం పేదలు, నిరాశ్రయులకు ఉపయోగపడే పలు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ మాజీ వార్డు సభ్యులు ఎం. భాస్కర్ రెడ్డి, దేవరకొండ సుబ్బరాయుడు, ఆర్. వెంకటాద్రి, కె. రవికుమార్, పట్టణ నిరాశ్రయుల వసతి గృహ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి, భాష తదితరులు పాల్గొన్నారు.




# తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో వైయస్సార్సీపీ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ ను కలిసిన డాక్టర్ ప్రియాంక తల్లిదండ్రులు.

### - తమ బిడ్డకు జరిగిన అన్యాయంపై వైయస్.జగన్ ని కలిసి మొరపెట్టుకున్న ప్రియాంక తల్లిదండ్రులు.

తాడేపల్లి, కదిలించే వార్త, ఆగస్టు 20 :

అనంతరం మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపీలు మార్గాని భరత్, బుట్టా రేణుక ప్రెస్ మీట్ బ్రేకింగ్ పాయింట్స్...

మార్గాని భరత్- మాజీ ఎంపీ.తాడేపల్లి వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను కలిసిన డాక్టర్ ప్రియాంక తల్లిదండ్రులు.కుమార్తె మృతికి న్యాయం చేయాలని వైఎస్ జగన్ ఎదుట కన్నీటిపర్యంతమైన ప్రియాంక తల్లిదండ్రులు.డాక్టర్ ప్రియాంక మృతి సాధారణ ప్రమాదం కాదు, ఇది ముమ్మాటికీ కిరాతకమైన హత్య.కారుతో మూడుసార్లు ఉద్దేశపూర్వకంగా తలపై నుంచి ఎక్కించి దారుణంగా హత్య చేశారు.హత్య జరిగిన మూడో తారీకు రాత్రి నిందితుల కాల్ డేటా రికార్డును వెంటనే బయటపెట్టాలి.హత్య జరిగిన తర్వాత నిందితులకు తిలక్ రోడ్డు ప్రాంతంలో షెల్టర్ ఇచ్చి కాపాడిన పెద్దలెవరు.నిందితులతో పాటు వారికి రక్షణ కల్పించిన వారిపై కూడా అత్యంత కఠినమైన శిక్షలు పడాలి.హత్యా నేరం కింద కేసు నమోదు చేయకుండా కేవలం 125దీ నెగ్లిజెంట్ డ్రైవింగ్ సెక్షన్ ఎలా నమోదు చేస్తారు.నిందితులను అధికారికంగా అరెస్ట్ చేయకుండానే నాలుగో తారీకునే ఫోన్లు సీజ్ చేశామని ఎలా చెప్తారు.డాక్టర్ ప్రియాంక హత్య కేసు విచారణ తాత్సారంలో అధికార పార్టీ నేతల హస్తం స్పష్టంగా కనిపిస్తోంది.ఈ కేసులో అనేక అనుమానాలు ఎదుర్కొంటున్న సీఐ బాజీలాల్‌ను విచారణ నుంచి తప్పించి తక్షణమే సస్పెండ్ చేయాలి.దారుణ ఘటన జరిగిన కాసేపటికే బాధ్యతగల డీఎస్పీ అదే మాల్‌కు సినిమాకి వెళ్లడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనం.నిందితులు మద్యం లేదా డ్రగ్స్ సేవించిన విషయాన్ని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో ఎందుకు చేర్చలేదు.ఢిల్లీ నిర్భయ, కోల్‌కతా అభయ ఘటనల మాదిరిగానే రాజమండ్రిలో డాక్టర్ ప్రియాంక ఘటన అత్యంత హేయమైనది.బాధిత కుటుంబం పక్షాన మాట్లాడకుండా ప్రతిపక్ష నేతలను హౌస్ అరెస్టులు చేయడం దుర్మార్గం.రాష్ట్ర పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ జరపకపోతే కేంద్ర ప్రభుత్వాన్ని కలిసి సీబీఐ విచారణ కోరతాం.డాక్టర్ ప్రియాంక హత్య కేసులో పూర్తి న్యాయం కోసం త్వరలోనే హైకోర్టును ఆశ్రయిస్తాం.కూతురిని కోల్పోయి రోడ్డున పడ్డ తల్లిదండ్రుల వేదనను ప్రభుత్వం మానవతా దృక్పథంతో అర్థం




చేసుకోవాలి.చేతులు దులిపేసుకోకుండా ప్రియాంక కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే పూర్తి న్యాయం చేయాలి. బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో అండగా ఉంటుంది.బుట్టా రేణుక, మాజీ ఎంపీ.రాజమండ్రిలో డాక్టర్ ప్రియాంకకు జరిగిన దారుణ ఘటన అత్యంత అమానవీయం.పోలీస్ శాఖ మానవతా దృక్పథంతో కాకుండా పలుకుబడి ఉన్న వ్యక్తుల ఒత్తిడికి తలొగ్గి పనిచేస్తోంది.వైఎస్సార్సీపీ నేతలు ప్రెస్ మీట్ పెట్టి పోరాడేంతవరకు ప్రియాంక కేసును ఎవరూ పట్టించుకోలేదు.

# సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులకు సకాలంలో వేతనాలు చెల్లించాలి

## -ప్రాజెక్టు నిర్వహణను ఎల్అండ్టీ లేదా ఆర్డీటీ సంస్థకు అప్పగించాలి

## -అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి





పుట్టపర్తి, కదిలించే వార్త, ఆగస్టు 20:

సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కింద పనిచేస్తున్న కార్మికులకు నెలసరి వేతనాలు సక్రమంగా మంజూరు చేసి, ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించాలనే ఉద్దేశంతో పుట్టపర్తి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 1997లో సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టును ప్రారంభించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాజెక్టు పరిధిలో 273 వ్యక్తిగత స్కీమ్‌లు, 19 వివిధ స్కీమ్‌లు, మరో 5 ఇతర స్కీమ్‌లు ఉన్నాయని చెప్పారు. సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు ద్వారా సుమారు 1,341 గ్రామాలకు, దాదాపు 16.40 లక్షల మంది ప్రజలకు త్రాగునీరు అందుతోందని వివరించారు. ఇంతటి కీలకమైన ప్రాజెక్టు నిర్వహణలో పనిచేస్తున్న సుమారు 576 మంది కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడం ఆందోళనకరమన్నారు. వేతనాలు అందకపోవడంతో కార్మికులు, వారి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అదే సమయంలో కార్మికుల కొరతతో ప్రాజెక్టు నిర్వహణ, ప్రజలకు త్రాగునీటి సరఫరాపై కూడా ప్రభావం పడుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్మికుల వేతనాల కోసం నెలకు సుమారు రూ.1.30 కోట్లు, ప్రాజెక్టు నిర్వహణ, మెయింటెనెన్స్ కోసం మరో రూ.50 లక్షలు అవసరమవుతున్నాయని తెలిపారు. గతంలో ఎల్అండ్టీ సంస్థ ద్వారా కార్మికులకు వేతనాలు సక్రమంగా చెల్లించేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు నిర్వహణను తిరిగి ఎల్అండ్టీ సంస్థకు లేదా ఆర్డీటీ సంస్థకు అప్పగించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. లేదా ప్రభుత్వం ద్వారా తగిన ఏజెన్సీని ఏర్పాటు చేసి కార్మికులకు ప్రతినెలా వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు లక్షలాది మంది ప్రజల త్రాగునీటి అవసరాలను తీర్చే అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని, దీనిని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి కోరారు.

# జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS ఆదేశాల మేరకు మత్తు కలిగించే మందుల విక్రయంపై సంయుక్త తనిఖీలు

### జిల్లా కేంద్రంలోని

### భైరవనగర్‌లో మెడికల్ షాప్ సీజ్‌లి

### యువతను గుల్ల చేస్తున్న 'అల్ట్రాస్పాస్' నిల్వలు గుర్తింపు

### పోలీస్, డ్రగ్స్ కంట్రోల్, ఈగల్ విభాగాలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 20 :మత్తుకు బానిసలైన వ్యక్తులకు అక్రమంగా మత్తు కలిగించే మందులను విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారంతో స్థానిక భైరవనగర్ ప్రాంతంలో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ, జిల్లా క్రైమ్ బ్రాంచ్ మరియు ఈగల్ విభాగం అధికారులు సంయుక్తంగా మెరుపు దాడులు నిర్వహించారు. బుధవారం భైరవనగర్‌లోని 'దీక్షిత్ మెడికల్ జనరల్ స్టోర్స్'పై దాడి చేసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సాధారణంగా కడుపునొప్పి నివారణకు ఉపయోగించే ాూాు=ూాూాూ అనే మందును సదరు షాపు నిర్వాహకులు అధిక పరిమాణంలో కొనుగోలు చేసి నిల్వ ఉంచినట్లు అధికారులు కనుగొన్నారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండానే ఈ మందును మత్తు కోసం యువతకు విక్రయిస్తున్నట్లు అనుమానించిన బృందం.. కొనుగోలు, అమ్మకాల రికార్డులు, నిల్వ వివరాలను లోతుగా పరిశీలించి షాపును సీజ్ చేసింది. ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఏడీ వీరకుమార్ రెడ్డి, డ్రగ్ ఇన్స్పెక్టర్లు కేశవరెడ్డి, మాధవి, జిల్లా క్రైమ్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ జైపాల్ రెడ్డి (ఈగల్ నోడల్ అధికారి), ఈగల్ విభాగం ఎస్ఐ హనుమంతు తమ సిబ్బందితో కలసి ఈ దాడిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మత్తు మందుల దుర్వినియోగం ద్వారా యువత జీవితాలు నాశనం కాకుండా అరికట్టేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తునిచ్చే ఔషధాలను విక్రయించే మెడికల్ షాపులపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలోనే సదరు షాపు యాజమాన్యం నుంచి వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశామని, నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి అక్రమ విక్రయాలపై పోలీస్, డ్రగ్స్ కంట్రోల్ మరియు ఈగల్ విభాగాలు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తాయని స్పష్టం చేశారు.

# శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర ఉద్యానవనాన్ని సందర్శించిన ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు

అనంతపురం, ఎస్ కే యు, కదిలించే వార్త, ఆగస్టు 20 : ఎరా ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన 8, 9, 10వ తరగతులలో చదువుతున్న 118 మంది విద్యార్థులు, ఆరుగురు ఉపాధ్యాయులతో కలిసి శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ాఖఖ) వృక్షశాస్త్ర ఉద్యానవనాన్ని సందర్శించారు. విద్యార్థులకు సుమారు రెండు గంటలపాటు ాఖఖ వృక్షశాస్త్ర ఉద్యానవనం డైరెక్టర్ ప్రొఫెసర్ బి. రవిప్రసాద్ రావు ఉద్యానవనంలోని జీవవైవిధ్యం, వివిధ వృక్ష జాతుల ప్రాముఖ్యత, సంరక్షణ చర్యలను వివరించారు. ఉద్యానవనంలోని ముఖ్యమైన సెక్టార్ ప్రాంతాలను విద్యార్థులకు చూపిస్తూ, అరుదైన, స్థానిక మరియు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్న వృక్ష జాతుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు Cycas beddomei, Hildegardia populifolia, Pterocarpus santalinus వంటి ముఖ్యమైన స్థానిక మరియు అంతరించిపోతున్న వృక్ష జాతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే మియావాకి ఫారెస్ట్, ఆర్బొరేటం, నక్షత్రవనం, బోధివనం, గార్డ్ ఉద్యాన్, ఓపెన్ మరియు క్లోజ్డ్ నర్సరీలు తదితర ప్రాంతాలను సందర్శించి వాటి నిర్వహణ, సంరక్షణ మరియు మొక్కల పెంపకం విధానాలను తెలుసుకున్నారు. విద్యార్థులు జీవవైవిధ్యం, ఔషధ మొక్కలు, మొక్కల వ్యాప్తి మరియు ప్రచార (ాతీశీజూఖ్రమ్ఔశీఅ) పద్ధతులపై తమ సందేహాలను ప్రొఫెసర్ రవిప్రసాద్ రావును అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ పర్యటన ద్వారా పుస్తకాల్లో చదివిన వృక్షశాస్త్ర అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించే అవకాశం లభించడంతో విద్యార్థులు ఎంతో ఆసక్తి, ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులతో పాటు శ్రీమతి విజయరావు, శ్రీ నరసింహారెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.






# రెడ్ క్రాస్ సొసైటీ, తలసీమియా రోగుల రవాణా, రక్తదాన శిబిరాల నిర్వహణకు రూ.20 లక్షల విలువైన వాహనం అందజేత






అనంతపురం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధిగ్రస్తుల రవాణా సౌకర్యంతో పాటు రక్తదాన శిబిరాల నిర్వహణకు ఉపయోగపడే రూ.20 లక్షల విలువైన టెంపో ప్రయాణ వాహనాన్ని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ బహూకరించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ వాహనాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేశారు. ఈ వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఏ. మలోలా, జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు, వాహన దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గజ్జల లక్ష్మణ ప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ గీతా బాల, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీ బిసాతి భరత్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, ఉప కమిటీ సభ్యులు, వాలంటీర్లు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహన దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ మాట్లాడుతూ, డాక్టర్ గీతా బాల ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖలో తలసీమియా డే కేర్ సెంటర్ ప్రారంభించబడిందని, తలసీమియా వ్యాధిగ్రస్తుల అవసరాల కోసం ఒక వాహనం అవసరమని తనకు తెలియజేయడంతో వెంటనే స్పందించి వాహనానికి అవసరమైన నిధులను సమకూర్చినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం తనకు ఎంతో సంతోషం కలిగిందని, తాను అందించిన విరాళం సక్రమంగా ప్రజాసేవకు వినియోగించబడుతోందనే పూర్తి విశ్వాసం కలిగిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రెడ్ క్రాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా, అనంతపురంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐ బ్యాంక్ సేవల్లో కూడా భాగస్వామి కావాలనే తన ఆకాంక్షను శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ వ్యక్తం చేశారు. తన భార్య స్వర్గీయ శ్రీమతి రాజ్యలక్ష్మి ప్లాంజరీ ఇటీవల నేత్రదానం చేశారని, వారి నేత్రాలను ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసినట్లు తెలిపారు. ఇలాంటి నేత్రదాన సదుపాయం అనంతపురంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతపురం రెడ్ క్రాస్ ఐ బ్యాంక్‌లో కార్నియాలను శాస్త్రీయంగా పరిశీలించి, అవసరమైన వారికి అందించేందుకు ఉపయోగపడే స్పెక్యులర్ మైక్రోస్కోప్ కొనుగోలుకు అవసరమైన సుమారు రూ.40 లక్షల వ్యయాన్ని తానే భరిస్తానని ఈ సందర్భంగా శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ హామీ ఇచ్చారు. దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ అందించిన ఈ సహకారంపై రెడ్ క్రాస్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు రెడ్ క్రాస్ సంస్థతో పాటు సమాజం కూడా ఎంతో రుణపడి ఉంటుందని పేర్కొంది. స్పెక్యులర్ మైక్రోస్కోప్ అందుబాటులోకి వచ్చిన అనంతరం సేకరించిన కార్నియాలను శాస్త్రీయంగా పరీక్షించి, ముందుగా స్థానికంగా అవసరమైన వారికి అందించడంతో పాటు, అవసరానికి అనుగుణంగా హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, అగర్వాల్ నేత్ర హాస్పిటల్ తదితర ప్రముఖ నేత్ర వైద్య సంస్థలకు పంపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ వాహనం ద్వారా తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్త మార్పిడి కోసం అవసరమైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు, జిల్లాలో నిర్వహించే రక్తదాన శిబిరాలకు అవసరమైన సామగ్రి, సిబ్బంది మరియు ఇతర సేవలను సమర్థవంతంగా తరలించేందుకు ఉపయోగపడనుంది. దీంతో అనంతపురం జిల్లాలో తలసీమియా రోగులకు, రక్తదాన శిబిరాల నిర్వహణకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రెడ్ క్రాస్ సొసైటీ, తలసీమియా రోగుల రవాణా, రక్తదాన శిబిరాల నిర్వహణకు రూ.20 లక్షల విలువైన వాహనం అందజేత





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 20 :

అనంతపురం: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధిగ్రస్తుల రవాణా సౌకర్యంతో పాటు రక్తదాన శిబిరాల నిర్వహణకు ఉపయోగపడే రూ.20 లక్షల విలువైన టెంపో ప్రయాణ వాహనాన్ని హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ బహూకరించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ వాహనాన్ని సేవా కార్యక్రమాలకు అంకితం చేశారు. ఈ వాహనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి శ్రీ ఏ. మలోలా, జేఎన్టీయూ అనంతపురం ఉపకులపతి ప్రొఫెసర్ హెచ్. సుదర్శన రావు, వాహన దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గజ్జల లక్ష్మణ ప్రసాద్, వైస్ చైర్మన్ డాక్టర్ గీతా బాల, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యులు శ్రీ బిసాతి భరత్, రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, ఉప కమిటీ సభ్యులు, వాలంటీర్లు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాహన దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ మాట్లాడుతూ, డాక్టర్ గీతా బాల ద్వారా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం జిల్లా శాఖలో తలసీమియా డే కేర్ సెంటర్ ప్రారంభించబడిందని, తలసీమియా వ్యాధిగ్రస్తుల అవసరాల కోసం ఒక వాహనం అవసరమని తనకు తెలియజేయడంతో వెంటనే స్పందించి వాహనానికి అవసరమైన నిధులను సమకూర్చినట్లు తెలిపారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసిన అనంతరం తనకు ఎంతో సంతోషం కలిగిందని, తాను అందించిన విరాళం సక్రమంగా ప్రజాసేవకు వినియోగించబడుతోందనే పూర్తి విశ్వాసం కలిగిందని ఆయన పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా రెడ్ క్రాస్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అదేవిధంగా, అనంతపురంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఐ బ్యాంక్ సేవల్లో కూడా భాగస్వామి కావాలనే తన ఆకాంక్షను శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ వ్యక్తం చేశారు. తన భార్య స్వర్గీయ శ్రీమతి రాజ్యలక్ష్మి ప్లాంజరీ ఇటీవల నేత్రదానం చేశారని, వారి నేత్రాలను ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసినట్లు తెలిపారు. ఇలాంటి నేత్రదాన సదుపాయం అనంతపురంలో మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతపురం రెడ్ క్రాస్ ఐ బ్యాంక్‌లో కార్నియాలను శాస్త్రీయంగా పరిశీలించి, అవసరమైన వారికి అందించేందుకు ఉపయోగపడే స్పెక్యులర్ మైక్రోస్కోప్ కొనుగోలుకు అవసరమైన సుమారు రూ.40 లక్షల వ్యయాన్ని తానే భరిస్తానని ఈ సందర్భంగా శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ హామీ ఇచ్చారు. దాత శ్రీ శంకర్ నారాయణ ప్లాంజరీ అందించిన ఈ సహకారంపై రెడ్ క్రాస్ జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు రెడ్ క్రాస్ సంస్థతో పాటు సమాజం కూడా ఎంతో రుణపడి ఉంటుందని పేర్కొంది. స్పెక్యులర్ మైక్రోస్కోప్ అందుబాటులోకి వచ్చిన అనంతరం సేకరించిన కార్నియాలను శాస్త్రీయంగా పరీక్షించి, ముందుగా స్థానికంగా అవసరమైన వారికి అందించడంతో పాటు, అవసరానికి అనుగుణంగా హైదరాబాద్‌లోని ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్, అగర్వాల్ నేత్ర హాస్పిటల్ తదితర ప్రముఖ నేత్ర వైద్య సంస్థలకు పంపించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ వాహనం ద్వారా తలసీమియా వ్యాధిగ్రస్తులకు రక్త మార్పిడి కోసం అవసరమైన రవాణా సౌకర్యం కల్పించడంతో పాటు, జిల్లాలో నిర్వహించే రక్తదాన శిబిరాలకు అవసరమైన సామగ్రి, సిబ్బంది మరియు ఇతర సేవలను సమర్థవంతంగా తరలించేందుకు ఉపయోగపడనుంది. దీంతో అనంతపురం జిల్లాలో తలసీమియా రోగులకు, రక్తదాన శిబిరాల నిర్వహణకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వాలంటీర్లు, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, రక్తదాన శిబిరాల నిర్వాహకులు, విద్యార్థులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అరుదైన మొక్కల నాటకం




అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 20 :

పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (MoEF&CC), భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రాజెక్టులో భాగంగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం (ాఖఖ) వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అరుదైన, స్థానిక మరియు అంతరించిపోతున్న వృక్ష జాతుల బాహ్య సంరక్షణ (జుఇ-ంఈబ జశీఅంవతీఝ్ఔశీఅ) కార్యక్రమం కొనసాగుతోంది. ఈ ప్రాజెక్టుకు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ బి. రవిప్రసాద్ రావు నేతృత్వం వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ాఖఖ వృక్షశాస్త్ర ఉద్యానవనంలో సంరక్షణ పద్ధతుల్లో పెంచుతున్న అరుదైన, స్థానిక వృక్ష జాతులను వివిధ విద్యాసంస్థలకు పంపిణీ చేసి, వాటి సంరక్షణ కోసం నెట్‌వర్కింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా 2026 ఆగస్టు 20న అనంతపురంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 12 అరుదైన స్థానిక వృక్ష జాతులను నాటారు. వీటిలో Cycas beddomei, Hildegardia populifolia, Boswellia ovalifoliolata వంటి ముఖ్యమైన వృక్ష జాతులు ఉన్నాయి. ఈ మొక్కల నాటకం అరుదైన, అంతరించిపోతున్న వృక్ష జాతుల సంరక్షణలో భాగంగా చేపట్టిన కన్జర్వేషన్ నెట్‌వర్కింగ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సరిత, వృక్షశాస్త్ర అధ్యాపకురాలు శ్రీమతి మాధవి, చీూూ కోఆర్డినేటర్, చీూూ వాలంటీర్లు, ఇతర అధ్యాపకులు పాల్గొని మొక్కలను నాటారు. అరుదైన వృక్ష జాతుల సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణలో విద్యాసంస్థల భాగస్వామ్యం ఎంతో కీలకమని ప్రొఫెసర్ బి. రవిప్రసాద్ రావు పేర్కొన్నారు. SKU వృక్షశాస్త్ర ఉద్యానవనం ద్వారా అరుదైన, స్థానిక మరియు అంతరించిపోతున్న వృక్ష జాతులను సంరక్షిస్తూ, వాటిని ఇతర విద్యాసంస్థలకు విస్తరించడం ద్వారా జీవవైవిధ్య సంరక్షణకు విస్తృత నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఉంది.

# శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పరిశోధన, అభివృద్ధి విభాగం డీన్‌గా ప్రొఫెసర్ ఎన్. గీతాంజలి



అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 20 :

శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎన్. గీతాంజలిని విశ్వవిద్యాలయ పరిశోధన మరియు అభివృద్ధి (=వంముతీఎష్ట ఖఅం ణవజవశ్రీశీజూఎవత్) విభాగం డీన్‌గా నియమిస్తూ వైస్-చాన్సలర్ ఇన్‌చార్జి ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నియామకం 2026 ఆగస్టు 21 నుంచి రెండు సంవత్సరాల పాటు లేదా పదవీ విరమణ వయస్సు పూర్తయ్యే వరకు, ఏది ముందైతే అది వరకు అమల్లో ఉంటుంది. డీన్‌గా ప్రొఫెసర్ గీతాంజలి విశ్వవిద్యాలయంలో పరిశోధనా సంస్కృతిని మరింత బలోపేతం చేయడంతో పాటు పరిశోధన, అభివృద్ధి కార్యకలాపాలను సమర్థవంతంగా పర్యవేక్షించనున్నారు. ముఖ్యంగా ూ్రా=జజు ప్రవేశ ప్రక్రియను పర్యవేక్షించడం, ఎం.ఫిల్./పీహెచ్.డి. కార్యక్రమాల పురోగతిని పరిశీలించడం, ఖ+జ మార్గదర్శకాల ప్రకారం పరిశోధనా కార్యక్రమాల మూల్యాంకనం, వివిధ నిధుల సంస్థలకు విశ్వవిద్యాలయం ద్వారా పరిశోధనా ప్రతిపాదనలను సమర్పించే ప్రక్రియను పర్యవేక్షించడం వంటి బాధ్యతలను నిర్వహించనున్నారు. అలాగే విద్యార్థులు, పరిశోధకులు మరియు బోధనా సిబ్బందిలో పరిశోధన మరియు అభివృద్ధి దృక్పథాన్ని పెంపొందించేందుకు కృషి చేయనున్నారు. ఇప్పటివరకు డీన్, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌గా బాధ్యతలు నిర్వహించిన ప్రొఫెసర్ జి. శోభలతను ఆ బాధ్యతల నుంచి రిలీవ్ చేస్తూ, నూతన డీన్ ప్రొఫెసర్ ఎన్. గీతాంజలికి బాధ్యతలు అప్పగించాలని రిజిస్ట్రార్ ఆదేశించారు. విశ్వవిద్యాలయంలో పరిశోధన కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం లభించేందుకు, పరిశోధకులు మరియు అధ్యాపకులకు కొత్త అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడంలో ప్రొఫెసర్ గీతాంజలి నాయకత్వం కీలకంగా ఉంటుందని విశ్వవిద్యాలయ వర్గాలు పేర్కొన్నాయి.

# ఎస్.కె.యు. (SKU) నాన్-టీచింగ్ ఉద్యోగ మిత్రులకు పదోన్నతులు



అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 20 :

ఎస్.కె.యు. (SKU) నాన్-టీచింగ్ ఉద్యోగ మిత్రులకు పదోన్నతులు కల్పించినందుకు, గౌరవనీయులైన ఉపకులపతి (ఎజ) ప్రొ. ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్ సార్ కి, రెక్టర్ ప్రొ. బి. అనిత మేడమ్ కి రిజిస్ట్రార్ డా. ఇ. రమేష్ బాబు కి మరియు గౌరవనీయులు ప్రమోషన్ కమిటీ సభ్యులుకు కృతజ్ఞతాపూర్వక సన్మాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బోధనేతర ఉద్యోగుల సంఘం నాయకులు అధ్యక్షుడు ఎం. శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఎం. పెద్దన్న, ప్రధాన కార్యదర్శి ఎమ్.నరేష్, కార్యవర్గ సభ్యులు గంజి రాంమోహన్, ఆర్. రఘోత్తం రెడ్డి, డి. సోమశేఖర్ రెడ్డి, రాగే. నాగభూషణం, యస్. గోవిందు, కే. కవి రాజు హెచ్. నాగేష్, సి.నాగభూషణం మరియు ఇతర కార్యవర్గ సభ్యులు పల్గోనడం జరిగింది.

# శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య. ఎన్.వి.అర్.జ్యోతి కుమార్ చేతులమీదుగా 17 మంది బోధనేతర ఉద్యోగులు పదోన్నతులు పొందారు
























అనంతపురం, ఎస్కేయూ, కదిలించే వార్త, ఆగస్టు 20 :

ఈ రోజు శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీమతి. సుధారాణి ని డిప్యూటీ రిజిస్ట్రార్ గా, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ. ఎం. శంకర్ ని డిప్యూటీ రిజిస్ట్రార్ గా, సూపరింటెండెంట్ గా పని చేస్తున్న శ్రీ.పనికృష్ణ ను అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా, ఎగ్జామినేషన్ సెక్షన్ లో సూపరింటెండెంట్ గా పనిచేస్తున్న శ్రీ. మల్కారి ఆలూరు లక్ష్మణ రావు ని అసిస్టెంట్ రిజిస్ట్రార్ గా, సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న శ్రీ ఎస్.వెంకట రాముడు ని, అకౌంట్ సెక్షన్ లో పనిచేస్తున్న జయరాం నాయక్ ని సూపరింటెండెంట్ ని, సెంట్రల్ స్టార్ లో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న విశ్వస్వర నాథ్ రెడ్డి ని సీనియర్ అసిస్టెంట్ గా, ఎగ్జామినేషన్ సెక్షన్ లో పని చేస్తున్న శ్రీ రోహిత్ రెడ్డి ని సీనియర్ అసిస్టెంట్ గా, శ్రీమతి.ఎస్.గంగమ్మ , శ్రీ సాకే పెద్దన్న, శ్రీ.ఎస్.పెద్దన్న , శ్రీ. హుస్సేన్ పీరా, శ్రీ. ఏం.రాము, శ్రీమతి. ఎన్.జయంతి గార్లను రికార్డ్ అసిస్టెంట్ నుండి జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతులు ఇచ్చారు. ఈసందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య. ఎన్ వి అర్ జ్యోతి కుమార్ ని, రెక్టర్ ఆచార్య. బి. అనిత మేడం ని, రిజిస్ట్రార్ డా. ఈ. రమేష్ బాబు ని బోధనేతర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ. ఏం. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి శ్రీ. ఏం.నరేష్, ఉపాధ్యక్షులు ఏం.పెద్దన్న, సంఘం డైరెక్టర్లు కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలిపారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710